విశాలాంధ్ర
తిరుపతి జిల్లా
చిత్తూరు జిల్లా
సోమవారం 20, మే 2024 8 పేజీలు

ట్రావెల్స్ బస్సు మంటల్లో దగ్ధం

డ్రైవర్ అప్రమత్తతతో ప్రయాణికులు క్షేమం

విశాలాంధ్ర – రేణిగుంట : మార్నింగ్ ట్రావెల్స్ కు చెందిన బస్సు మంటల్లో దగ్ధమైన సంఘటన వెదళ్ల చెరువు వద్ద చోటుచేసుకుంది. రేణిగుంట మండలం వెదళ్ల చెరువు ఉగాది హోటల్ వద్ద ఆదివారం వేకువజాము న సుమారు మూడు గంటలకు ఈ ప్రమాదం చోటు చేసుకుంది ప్రమాదం. రేణిగుంట పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఏపీ 39 డబల్యూ 2264 మార్నింగ్ ట్రావెల్స్ బస్సులో చెలరేగిన మంటలలో బస్సు దగ్ధమైందని అన్నారు. ఈ బస్సు బెంగళూరు నుండి అమలాపురంకు వెళుతోందని తెలిపారు. ప్రమాదవశాత్తు బస్సులో మంటలు చెలరేగడంతో బస్సు డ్రైవర్ అప్రమత్తమై బస్సును ఆపి ప్రయాణికులను బస్సు నుండి కిందకు దింపివేశాడని తెలిపారు. ఈ బస్సులో 11 మంది ప్రయాణిస్తున్నారన్నారు. రేణిగుంట డిఎస్పి భవ్య కిషోర్ ప్రమాదం జరిగిందన్న సమాచారం అందుకొన్న వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని, అగ్నిమాపక శాఖకు విషయం తెలిపి ఫైర్ ఇంజన్ ను పిలిపించారన్నారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చి బస్సు పూర్తిగా

దగ్ధం అవ్వకుండా చేశారన్నారు. రేణిగుంట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్ట్రాంగ్ రూముల వద్ద మూడంచెల భద్రతా వ్యవస్థ:కలెక్టర్

కమాండ్ కంట్రోల్ రూమ్‌తో నిరంతరం పర్యవేక్షణ

విశాలాంధ్ర –చిత్తూరు :సార్వత్రిక ఎన్నికలు 2024 ముగిసిన అనంతరం ఈవీఎంలను పూతలపట్టు మండలం ఎస్వి సెట్ ఇంజనీరింగ్ కళాశాలలో స్ట్రాంగ్ రూములలో భద్ర పరిచినట్లు కేంద్ర బలగాలతో కట్టు దిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్ జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు తో కలిసి ఎస్వి సెట్‌ను ఆకస్మిక తనిఖీ చేసి స్ట్రాంగ్ రూముల వద్ద ఏర్పాటు చేసిన రిజిస్టర్ లో సంతకం చేసి జిల్లా కలెక్టర్ పోలీస్ అధికారులతో కలిసి భద్రత ఏర్పాట్లు, కమాండ్ కంట్రోల్ రూమ్ ను పర్యవేక్షించి తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు– 2024 ముగిసిన అనంతరం జిల్లా కు సంబంధించి ఈవీఎం లు, కంట్రోల్ యూనిట్ లు, బ్యాలెట్ యూనిట్ లు, వివిప్యాట్ లు, స్ట్రాంగ్ రూముల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు మధ్య భద్ర పరచడం జరిగిందని, మూడంచెల భద్రతా వ్యవస్థ తో పటిష్టమైన భద్రత వ్యవస్థ కలదన్నారు.దీని తో పాటు భద్రత విషయంలో ఎలాంటి చిన్న పొరపాట్లకు తావు లేకుండా అధికారులు మరింత అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలన్నారు. జిల్లాలో 144 సెక్షన్ అమలు లోఉందనన్నారు. స్ట్రాంగ్ రూముల వద్ద కేంద్ర బలగాలతో మూడంచెల భద్రత వ్యవస్థ కలదని,దీనితో పాటు నిరంతర నిఘా వ్యవస్థ ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్ట్రాంగ్ రూములకు నిరంతర నిఘా లో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు కంట్రోల్ రూమ్ కి అనుసంధానం చేయడం జరిగిందని, దాదాపు 80 సీసీ కెమెరాల ద్వారా నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలు,చిత్తూరు పార్ల మెంటు కు సంబంధించిన స్ట్రాంగ్ రూములను మానిటరింగ్ చేసేందుకు ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ లో ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. జూన్ 4న కౌంటింగ్ ఉన్నందున అందుకు సంబంధించి పటిష్టమైన బ్యారికేడింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు.జిల్లా కలెక్టర్ వెంట డిఆర్ఓ బి.పుల్లయ్య, పూతలపట్టు ఆర్ ఓ చిన్నయ్య, టిడిపి ప్రతినిధి సురేంద్ర కుమార్ పాల్గొన్నారు.

పోలింగ్ అనంతరం కూచివారిపల్లెలో అల్లర్లు

అల్లర్లు పై దర్యాప్తు చేసిన సిట్ అధికారులు

విశాలాంధ్ర – చంద్రగిరి: చంద్రగిరి నియోజకవర్గం చంద్రగిరి మండలం రామిరెడ్డిపల్లి పంచాయతీ కూచివారిపల్లి లో పోలింగ్ అనంతరం అల్లర్లు జరిగాయి. మరుసటి రోజు ఈవీఎంలు భద్రపరిచిన శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పులివర్తి నాని పై వైకాపా మూకలు హత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన కేంద్ర ఎన్నికల సంఘం దర్యాప్తు కోసం సిట్ ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలోనే ఆదివారం సిట్ అధికారులు పోలింగ్ అనంతరం అల్లర్లు జరిగిన రామిరెడ్డిపల్లి, కూచివారిపల్లెలో పర్యటించి దర్యాప్తు చేశారు. వైకాపా అభ్యర్థి మోహిత్ రెడ్డి గన్ మెన్ ఈశ్వర్, రామిరెడ్డిపల్లి, కూచువారిపల్లి గ్రామస్తులను సిట్ అధికారుల బృందం విచారించారు. రామిరెడ్డిపల్లి సర్పంచ్ కొటాల చంద్రశేఖర్ రెడ్డి ఇంటిని పరిశీలించిన సిట్ అధికారులు ఇల్లు దగ్ధం చేసిన వ్యక్తులు ఎవరో తెలపాలన్నారు. పోలింగ్ అనంతరం చెలరేగిన అల్లర్లపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ వివరాలను తెలుసుకుంటామని సిట్ అధికారులు తెలిపారు. కూచివారిపల్లి ముఖద్వారంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలో నిక్షిప్తమై ఉన్న వీడియోలను గ్రామస్తులు సిట్ అధికారులకు ప్రదర్శింపజేశారు. సదరు వీడియోను చిప్‌లో నిక్షిప్తం చేసే అందజేయాలని సిట్ అధికారులు గ్రామస్తులను కోరారు. సీసీ కెమెరా లోని వీడియోలను సేకరించిన కూచివారిపల్లెకు చెందిన పాలడుగు మురళీధర్ పోలింగ్ అనంతరం జరిగిన అల్లర్ల వివరాలను క్షుణ్ణంగా ఆ వీడియో ద్వారా వివరించారు. పోలింగ్ ముగిసిన అనంతరం తాను ముఖేష్ అనే యువకుడు పోలింగ్ బూత్ నుండి బయటకు రాగానే బూత్ కు వంద అడుగుల దూరంలో సర్పంచ్ కొటాల చంద్రశేఖర్ రెడ్డి తన అనుచరులతో తమపై దాడి చేసి గాయపరిచారని గ్రామంలోకి వెళ్లిన తర్వాత గ్రామస్తులు మమ్మల్ని పరామర్శిస్తుండగానే గ్రామానికి సంబంధంలేని

2లో

తరలి పోతున్న తెల్లబంగారం

స్వర్ణముఖి నుంచి యథేచ్ఛగా అక్రమ రవాణా
నిద్రావస్థలో అధికార యంత్రాంగం

విశాలాంధ్ర–తొట్టంబేడు : తిరుపతి జిల్లా పరిధిలో ప్రవహించే స్వర్ణముఖినది నుంచి ఇసుకను యథేచ్ఛగా అక్రమ రవాణా చేస్తున్నారు. రోజూ వందల కొద్దీ ట్రాక్టర్ల ఇసుకను తరలించుకు పోతున్నారు. ఫలితంగా భూగర్భ జలాలు అంతరించి పోతున్నాయి. నదీ పరివాహక ప్రాంతంలో పంటలు సాగుచేయలేని దుస్థితిలో రైతులు ఉన్నారు. ఇంత జరుగుతున్నప్పటికీ... అధికార యంత్రాంగం మౌనం పాటిస్తుండటం విమర్శలకు తావిస్తోంది. స్వర్ణముఖినదిలో లభించే ఇసుక ఎంతో నాణ్యత ఉంటుంది. ఈ ఇసుకకు స్థానికంగానే కాకుండా... తిరుపతి, చెన్నై, నెల్లూరు, బెంగళూరు ప్రాంతాల్లో బాగా డిమాండు ఉంది. శ్రీకాళహస్తి ప్రాంతంలో ప్రస్తుతం ఒక ట్రాక్టరు ఇసుక రూ.3వేలు పలుకుతోంది. తిరుపతిలో అయితే అవసరాన్ని బట్టి రూ.4వేల నుంచి రూ.5వేల వరకు పలుకుతోంది. ఇక చెన్నై, నెల్లూరు, బెంగళూరు నగరాలకు అయితే లారీల ద్వారా ఇసుక తరలిస్తున్నారు. అక్కడ లారీ ఇసుక రూ.60వేల నుంచి రూ.70వేల వరకు పలుకుతోంది. ఇలా డిమాండు ఉండటంతో శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, రేణిగుంట మండలాలకు చెందిన కొంతమంది ఇసుక వ్యాపారమే ప్రధాన వృత్తిగా ఎంచుకున్నారు. ప్రస్తుతం వేసవి కావడంతో... స్వర్ణముఖినదిలో నీరు ప్రవహించడం లేదు. ఇదే అదనుగా శ్రీకాళహస్తి, ఏర్పేడు, తొట్టంబేడు మండలాల పరిధిలో స్వర్ణముఖినది నుంచి పెద్ద మొత్తంలో ఇసుకను తరలిస్తున్నారు. ఇసుక రీచ్ లు వద్దకు వెళితే అక్కడ ప్రభుత్వానికి డబ్బు చెల్లించాల్సి ఉంటుంది. అదే వేరేచోట అయితే డబ్బు చెల్లించకుండానే ఇసుక తీసుకోవచ్చు. ఈ కారణంగా కొందరు ఇసుక స్మగ్లింగ్ కు పాల్పడుతున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా స్వర్ణముఖినది నుంచి ఇసుకను తోడేస్తున్నారు. స్వర్ణముఖినది నుంచి ఇసుకను మొదట ట్రాక్టర్ల ద్వారా తీసుకువచ్చి సమీపంగా డంప్ చేస్తారు. ఆ తరువాత రాత్రి వేళల్లో లారీల ద్వారా సరిహద్దులు దాటించి నగరాలకు చేర్చుతారు. ఈ అక్రమ వ్యాపారం గురించి అధికారులకూ తెలుసు. వారు అడ్డుకోవడానికి యత్నిస్తే... అక్రమార్కులు అధికార పార్టీ నేతల పేర్లు చెబుతున్నారు. ఈ కారణంగా అధికారులు ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉండి పోతున్నారు. దీంతో ఇసుక స్మగ్లర్లు మరింత రెచ్చి పోతున్నారు. నదిలో ఎక్కడ పడితే అక్కడ తెల్లబంగారం తోడేస్తున్నారు.అక్రమ రవాణా అడ్డుకోండిశ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు మండలాల పరిధిలో స్వర్ణముఖినది నుంచి ఇసుక అక్రమంగా తరలించకుండా అడ్డుకోవాలని పరివాహక ప్రాంత రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. నదిలో ఇసుకను పరిమితికి మించి తోడేయటం వలన భూగర్భ జలాలు అంతరించి పోతున్నాయని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫలితంగా తాము పంటలు సాగు చేయలేని దుస్థితి ఏర్పడిందని వారు అంటున్నారు. అక్రమ రవాణా అడ్డుకోక పోతే భవిష్యత్తులో మరింత ప్రమాదం రాక తప్పదని వారు ఆందోళన చెందుతున్నారు. అధికారులు ఇకనైనా స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

టిడిపివి కుట్ర పూరిత ఆరోపణలు:మంత్రి పెద్దిరెడ్డి



విశాలాంధ్ర –తిరుపతి రూరల్ : టీడీపీవి కుట్ర పూరిత ఆరోపణలు చేస్తా వాటిని పచ్చ పత్రికలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మండిపడ్డారు.తిరుపతి మారుతి నగర్ లో ఆదివారం సాయంత్రం జరిగిన మీడియా సమావేశంలో మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఐదేళ్ళుగా ప్రజలకు సంక్షేమ అభివృద్ధిని అందించాం అందుకే ఈ దఫా పోలింగ్ శాతం పెరిగిందని ధీమా వ్యక్తంచేశారు.లోకేష్ ఎక్స్ లో మా పై తప్పుడు పోస్టులు పెడుతున్నాడు.నారా లోకేశ్ లాంటి మూర్ఖులకు బుద్ధి తక్కువ మాటలు ఎక్కువని, అందుకే

4

పోలింగ్ అనంతరం కూచివారిపల్లెలో అల్లర్లు

(మొదటి పేజీ తరువాయి) 50 మందిని కొటాల చంద్రశేఖర్ రెడ్డి పిలిపించగా వారంతా కర్రలు ఇనప రాడ్లుతో వీరంగం చేస్తూ కనిపించిన వారిని కనిపించినట్లే చితకబాదగా ఎనిమిది మందికి తీవ్ర రక్త గాయాలైనట్లు తెలిపారు. గాయాలైన మేము చికిత్స నిమిత్తం నారావారిపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించుకుని అనంతరం మెరుగైన చికిత్స కోసం తిరుపతి రుయా ఆసుపత్రికి వెళ్ళామని మేము ఎలా ఇంటిని దగ్ధం చేస్తామని తెలిపారు. అల్లర్లతో సంబంధంలేని ఓటు వేయటానికి వచ్చిన మా గ్రామానికి చెందిన సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్న యువకులపై అక్రమంగా కేసులు పెట్టించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని దాడులు చేసిన వైకాపా మూకలను వదిలి తెలుగుదేశం పార్టీ శ్రేణులపై కేసులు పెట్టడం ప్రత్యేకించి సాఫ్ట్వేర్ యువకులపై కేసులు పెట్టడం ఏమిటని మురళీధర్ సోషల్ మీడియాలో చక్కెర్లు కొడుతున్న వీడియో ద్వారా ఆవేదన వ్యక్తం చేశారు. మా గ్రామానికి సంబంధంలేని ఇతర గ్రామస్తులను పదుల సంఖ్యలో తీసుకొచ్చి మారణాయుదాలతో కొటాల చంద్రశేఖర్ రెడ్డి దాడి చేయించారని ఆరోపించారు. ఇరు పార్టీల వాదనలు, క్షేత్రస్థాయి పరిశీలనను పర్యవేక్షించిన సిట్ కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదికలో అందజేయనున్నట్లు తెలిపారు.

సుందరయ్య స్ఫూర్తితో ఉద్యమాలకు శ్రీకారం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: కమ్యూనిస్టు యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో భవిష్యత్తు ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి పట్టణంలోని పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో ఆదివారం పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ సుందరయ్య జీవితం నేటితరం కమ్యూనిస్టులకు ఆదర్శప్రాయమన్నారు. దక్షిణాదిన తొలితరం కమ్యూనిస్టు యోధుడిగా పేదల పక్షాల ఆయన చేసిన పోరాటాలు అనిర్వచణీయమని కొనియాడారు. సుందరయ్య పోరాట ప్రతిమను ఆదర్శంగా తీసుకొని నేటితరం కమ్యూనిస్టులు స్వార్థ రాజకీయాలపై ఉద్యమ జెండా ఎగరేసేందుకు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి గంధం మణి, పెనగడం గురవయ్య, రెడ్డిపల్లి సురేష్, బాలకృష్ణ, గెడి వేణు, అన్వర్ బాషా, కుమార్, వెంకటేష్, రాజా తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు గుడ్లు, కూరగాయలు పంపిణీ

విశాలాంధ్ర – గూడూరు : గూడూరు పట్టణంలోని సీవీసీ పార్కులో ఆదివారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో దివ్యాంగులకు కూరగాయలు, గుడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి వేదిక ఉపాధ్యక్షులు వాకాటి రామమోహన్ దాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా వేదిక అధ్యక్షులు వేగూరు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మాట్లాడుతూ గత 32 ఏళ్లుగా మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడుతున్నామని తెలిపారు. వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులలో సైన్స్ పట్ల అవగాహన పెంచుతూ సమాజానికి ఉపయోగపడే అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రతి నెలా ప్రభుత్వ హాస్పిటల్ లో గర్భిణులకు భోజనాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతినెలా మూడవ ఆదివారం దివ్యాంగులకు కూరగాయలు, గుడ్లు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం వాకాటి రామమోహన్ చేతులమీదుగా దివ్యాంగులకు గుడ్లు, కూరగాయలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జేవీవీ సభ్యులు చెంచు నారాయణ, రామ మోహన్, జగదీష్, నక్కా గోపి, గుర్రం విజయ్ బాబు , శ్రీనివాస్ ఆచారి, రాజేష్, పవన్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్.ఐ.వి /ఎయిడ్స్ పై అవగాహన

విశాలాంధ్ర-సూళ్లూరుపేట : ఎ.పి. శాక్స్ వారి సలహా తో, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ విభాగం సహకారం తో ఐ.సి.టి.సి – సి.హెచ్.సి– సూళ్లూరుపేట వారు ఈ రోజు అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే సందర్భంగా గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద, హాస్పిటల్ లో సిబ్బంది వారిచే క్రొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. అనంతరం హాస్పిటల్ సూపరింటెండెంట్ అయిన సి.హెచ్. రమేష్, ఐ.సి.టి.సి మెడికల్ ఆఫీసర్ అయిన యస్.కె. మహ్మద్ షఫుల్లా లు మాట్లాడుతూ, అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే సందర్భంగా, హెచ్.ఐ.వి భాదితులుకు సంఘీభావం తెలిపేందుకు మరియు హెచ్.ఐ.వి తో మరణించిన వారికి వారి యొక్క ఆత్మ కు శాంతి చేకూరాలని కోరుతూ ఈ క్రొవ్వొత్తుల ప్రదర్శన ని నిర్వహించడం జరిగింది అని తెలిపారు. అనంతరం ఐ.సి.టి.సి కౌన్సిలర్ అయిన సి.హెచ్.పార్వతి మాట్లాడుతూ హెచ్.ఐ.వి తో మరణించిన వారికి వారి యొక్క ఆత్మ కు శాంతి చేకూరాలని మరియు హెచ్.ఐ.వి భాదితులు కు సంఘీభావం తెలిపేందుకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో యల్.టి అయిన యమ్. మధు మరియు ఇతర హాస్పిటల్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

102 కలశాలతో మహిళల ఉత్సవం

విశాలాంధ్ర – గూడూరు : శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా గూడూరు పట్టణంలోని బజారువీధిలో వెలసియున్న అమ్మవారికి విశేషాలంకరణ చేశారు. మూల స్థానేశ్వలస్వామి ఆలయం నుండి మహిళలు 102 కలిశాలతో ఊరేగింపుగా అమ్మవారి దేవస్థానం వద్దకు చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి అభిషేకం సాంప్రదాయ బద్దంగా నిర్వహించారు. భక్తులు జై వాసవాంబ అంటూ నామస్మరణ చేస్తూ అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఉదయం ఆరు గంటల నుండి రాత్రి పది గంటల వరకూ ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. విద్యుత్ దీపాల అలంకరణతో ఆలయం శోభాయమానంగా మారింది. ఆలయ పాలక మండలి అధ్యక్షులు కోట రామారావు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

వైభవంగా చెన్నకేశవస్వామి ఆలయంలో ధ్వజారోహణం

విశాలాంధ్ర – గూడూరు : గూడూరు పట్టణంలోని కరణాల వీధిలో శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం ఉదయం ఆలయంలో ధ్వజారోహణ కార్యక్రమాన్ని వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి ఉభయదాతలుగా వాయిగుండ్ల శ్రీనివాసరావు జ్ఞాపకార్థం చంద్రమోహన్, సురేఖ, శ్రీహరి, కృష్ణవేణి, జయప్రకాష్, ఉమ, దేవకి కాశయ్య, ఆదెమ్మ, దేవకి సుబ్రమణ్యం, సుభాషిణి వ్యవహరించారు. అలాగే రాత్రి చెన్నకేశవస్వామి భక్తులకు శేషవాసనంపై దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికి ఆవుల చిన కోటేశ్వరరావు జ్ఞాపకార్థం వేదవ్యాస్, సురేఖ, వైష్ణ వికృతి, చరణ్ కార్తికేయ, శ్రావణ్ కుమార్, విష్ణుప్రియ, దివ్యసాయి వ్యవహరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

తడ కండ్రికలో అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ

విశాలాంధ్ర-తడ : మండల కేంద్రమైన తడ కండ్రికలో డ్రైనేజీ వ్యవస్థ వల్ల పారిశుద్ధ్యం పడకేసింది. పారిశ్రామికంగా తడ మండలం ఎంతో అభివృద్ధి చెందిన కూడా అధికారుల నిర్లక్ష్యం వల్ల పారిశుద్ధ్యం విషయంలో వెనుకంజ వేసి ఉందనటంలో సందేహం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పారిశుద్ధ్యం కొరకు నిధులు వెచ్చించిన కూడా పంచాయతీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడంతో మండలంలో పారిశుద్ధ్యం పడకేసింది. ఇందుకు సాక్ష్యం తడ కండ్రిక ఎలిమెంటరీ స్కూల్ వీధిలో దాదాపు పది లక్షల రూపాయల వ్యయంతో కాలవల నిర్మాణాన్ని గత ఏడాది నిర్మించారు నిర్మాణం నుండి ఇంతవరకు ఆ కాలవను పూడిక తీసిన దాఖలాలు లేవు. దీంతో కాలువలోకి చెత్తాచెదారంతో పాటు మట్టి పేరుకుపోవడంతో కాలవ నుండి దుర్గంధం వ్యాపిస్తుంది ఆ వీధిలో నడిచి వెళ్తున్న పాదచారులు ముక్కులు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది డ్రైనేజీ పై మూతలు వేయవలసి ఉన్న మూతలు వేసిన దాఖలాలు లేవు దీంతో దోమలు వ్యాప్తి చెంది సమీపంలో నివసిస్తున్న ప్రజలు వ్యాధుల బారిన పడుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి ఇప్పటికైనా పంచాయతీ అధికారులు కాలువను పూడిక తీసి డ్రైనేజీపై సిమెంటు ప్లేట్లు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు రాబోయే వర్షాకాలంలో వర్షపు నీరు కూడా చేరి డ్రైనేజీ కాలువ నుండి మురుగు నీరు రోడ్డుపై ప్రవహించే పరిస్థితి ఉందని స్థానికులు వాపోతున్నారు.

మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర -పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం మజ్జిగ ఏర్పాటు చేసి ప్రజలకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ కార్యదర్శి ఆర్ వెంకటేష్ మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య దక్షిణ భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడడానికి అనేకమైన పోరాటాలు చేస్తే స్థాపించారు అన్నారు .కార్మికులకు, దేశానికి, రాష్ట్రానికి నేడు సుందరయ్య స్ఫూర్తిదాయక విధానాల ఆవశ్యకత పెరిగిందన్నారు 1951ప్రథమ పార్లమెంటులో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా కమ్యూనిస్టు పార్టీకి ఎన్నికయ్యారు రైతులకు, దళితులకు పేద ప్రజలకు, మహిళలకు అండగా నిలిచి అసెంబ్లీలో పేదల పక్షాన గొంతెతి మాట్లాడినారని గుర్తు చేశారు. అదేవిధంగా నీతికి నిజాయితీకి నిక్కసిగా పోరాటాలు చేశారని అన్నారు సాయుధ పోరాటంలో అనేక పోరాటాలు చేసి ఆంధ్ర, తెలంగాణలో కమ్యూనిస్టు పార్టీకి పునాది వేశారన్నారు. సుందరయ్య స్ఫూర్తితో ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఏ విజయ్ కె.ఆర్ సుబ్రహ్మణ్యం పెళ్లై ఎస్ పురుషోత్తం రమేష్ యాసిన్ భాష, కుమార్ శివ, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు

ఎన్‌డిపి కూటమి విజయం తథ్యం

టీడీపి రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహ కార్యదర్శి డాలర్స్ గ్రూప్ చైర్మన్ దివాకర్ రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : మే నెల 13వ తేదిన సార్వత్రిక ఎన్నికల్లో 120 నుంచి 140 స్థానాల్లో ఎన్‌డిపి కూటమి విజయం సాధించడం, రాష్ట్ర ముఖ్యమంత్రి గా నారా చంద్రబాబునాయుడు కావడం, అలాగే శ్రీకాళహస్తి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి 20 వేలు ఓట్లు మెజారిటీతో గెలుపొందడం తథ్యమని టీడీపి రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహ కార్యదర్శి డాలర్స్ గ్రూప్ చైర్మన్ దివాకర్ రెడ్డి జోస్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13 వ తేది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 120 నుంచి 140 స్థానాల్లో ఎన్ డి ఏ కూటమి విజయం సాధించడం, రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు పదవీ ప్రమాణం చేయడం, శ్రీకాళహస్తి కూటమి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి 20 వేల పై చిలుకు ఓట్లు మెజారిటీతో గెలవడం ఖాయమన్నారు. ఎన్‌డిపి కూటమి 120 నుంచి 140 స్థానాల్లో విజయం సాధించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం చేస్తారని, అదేవిధంగా శ్రీకాళహస్తి కూటమి అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి 20 వేలు ఓట్లు పైగా మెజారిటీతో గెలవడం జరుగుతుందన్నారు. శ్రీకాళహస్తి ప్రజలు, యువకులు, దూరప్రాంత%శీ%లో ఉన్నటివంటి ఓటర్లు ఎలక్షన్ రోజు ఎండను సైతం లెక్క చేయకుండా శ్రీకాళహస్తిలో అత్యధికంగా ఓట్లు వేయడానికి పోలింగ్ బూతులు వద్ద బారులు తీరడం అందుకు నిదర్శనం అన్నారు. పోలింగ్ సరళిని బట్టి చూస్తుంటే వైసీపీ ప్రభుత్వం పై వ్యతిరేకతతో 120 నుంచి 140 స్థానాల్లో ఎన్‌డిపి కూటమి విజయం సాధించడం, టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు సీఎం కావడం, రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణం చేయడం, శ్రీకాళహస్తి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి 20 వేలు ఓట్లు మెజారిటీతో గెలవడం తథ్యమని టీడీపి రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి డాలర్స్ గ్రూప్ చైర్మన్ దివాకర్ రెడ్డి తెలిపారు. దీన్నిబట్టి చూస్తే వైసీపీపై ప్రజల్లో వ్యతిరేకత ఎ విధంగా ఉన్నదో తెలుస్తుందన్నారు. శ్రీకాళహస్తి ప్రజలు బొజ్జల సుధీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీ తో గెలిపిస్తున్నారని జోస్యం చెప్పారు. మే 13, తేదిన అసెంబ్లీ, ఎంపీ ఎన్నికల్లో పోలీసుల బలంతో అధికార పార్టీ యంత్రాంగం ఉద్రికత పరిస్థితులు సృష్టించినా ఓటర్లు మాత్రం ఎన్‌డిపి కూటమి అభ్యర్థులకే మొగ్గుచూపారని, ఓటరు గుర్తించిన టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులకు అఖండ విజయం చేకూరుస్తారని చెప్పారు. జూన్ 4వ తేదీ ఎప్పుడెప్పుడు ఎన్నికల ఫలితాలు వస్తాయన్న ఆశతో ఓటర్లు, ప్రజలు, కార్యకర్తలు, నాయకులు, యువత, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యావేతలు ఎదురుచూస్తున్నారని ప్రజానేత డాలర్స్ గ్రూప్ చైర్మన్ దివాకర్ రెడ్డి తెలిపారు.

ఘనంగా విద్యావేత్త ఆనంద్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ప్రముఖ విద్యావేత్త, రాయలసీమ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ చైర్మన్, సిద్దార్థ అకాడమీ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ వై.ఆనంద్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ప్రముఖ విద్య, సామజిక వేత్త వై.ఆనంద్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పలువురు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. ప్రముఖ విద్య, సామజిక వేత్త వై.ఆనంద్ రెడ్డికి ఎన్నో విద్యాసంస్థలు ఉన్నాయి. పరిస్థితుల ప్రభావం వలన చదువు కోలేనివారికి, ప్రతిభావంతులకు ఆయన విద్యా సంస్థ లో ఉచిత విద్య అందించడం, ప్రోత్సహించడంతోపాటు ఆయన పలు క్రీడా సంఘాలలో చైర్మన్, ప్రెసిడెంట్ గాను ఉంటు రాష్ట్ర, జాతీయస్థాయిలో క్రీడాకారులును ప్రోత్సహించడం, సహాయసహకారాలు అందించడం, సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తుంటారు. ఇలాంటి గొప్ప గుణం కలిగిన ఆనంద్ రెడ్డి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని మిత్రులు, స్నేహితులు, బంధువులు, సాయం పొందిన విద్యార్థులు, క్రీడాకారులు ఆనంద్‌రెడ్డిని ఆశీర్వదిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఆనంద్ రెడ్డి జన్మదినం సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన క్రీడాకారులకు శిక్షణఇచ్చే క్రాంతి కుమార్ ముక్కంటి తీర్థప్రసాదాలను అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - కార్వేటి నగరం: కార్వేటి నగరం శాఖ గ్రంథాలయంలో సమ్మర్ క్యాంపులో ప్రతిరోజు విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయాన్ని సభ్యులు చేసుకోవాలని గ్రంథాలయ అధికారి శంకర్ బాబు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కలిసి క్యారం బోర్డును ఆడారు. అదేవిధంగా కొందరు విద్యార్థులు కథలు పుస్తకాలు చదవడం పద్యాలు పాడడం, డ్రాయింగ్ వేయడం, తదితర అంశాలపై దృష్టి సాధించారు. ప్రతిరోజు విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకుంటే జనరల్ నాలెడ్జ్ పెరుగుతుందని గ్రంథాలయాధికారి తెలియజేశారు.

వారపు సంత రద్దు-ఇబ్బందుల్లో వినియోగదారులు

విశాలాంధ్ర - చంద్రగిరి: పోలింగ్ రోజున, పోలింగ్ అనంతరం ఏర్పడిన అల్లర్ల కారణంగా 144 సెక్షన్ అమలులో ఉన్నందున చంద్రగిరిలో గత ఆదివారం జరగాల్సిన వారపు సంతను అధికారులు రద్దు చేయటమే కాకుండా ఈ ఆదివారం కూడా రద్దు చేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు, అలాగే వినియోగదారులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆరుగాలం కష్టించి తాము పండించుకున్న కొద్దిపాటి ఆకుకూరలు కూరగాయలను వారపు సంతల్లో అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న రైతులకు నిరాశ ఎదురయింది. తమ కూరగాయలను అమ్ముకునేందుకు రోడ్లు పక్కనే ఉంచి కొనుగోలుదారుల కోసం ఎదురుచూస్తూ కూర్చోవడం జరిగింది. వారపు సంత గుమి కూడక ముందే తమ వద్ద ఉన్న కొద్దిపాటి కూరగాయలు ఆకుకూరలను అమ్ముకుందా మనుకున్న కొద్ది సేపటికే 144 సెక్షన్ అమలులో ఉండటం మండలంలో సిట్ అధికారుల దర్యాప్తు నేపథ్యంలో పోలీసులు అక్కడ నుంచి ఖాళీ చేయించడంతో రైతుల బాధ వర్ణనాతీతం. మరొక పక్క వినియోగదారులు ప్రత్యేకించి క్వారీలు, ఇటుక బట్టీలలో పనిచేస్తున్న వలస కార్మికులు వారానికి ఒకసారి సంతకు వచ్చి తమకు కావాల్సిన సరుకులను వారానికి సరిపడా కొనుగోలు చేసుకుని వెళుతుంటారు. వారపు సంత రద్దు కావడంతో వారంతా పట్టణంలో ఉన్న దుకాణాలు కూరగాయల అంగళ్ళ లో అధిక ధరలకు తప్పని పరిస్థితుల్లో కొనుగోలు చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. ఓట్లు లెక్కింపు తేదీ వరకు 144 సెక్షన్ అమలులో ఉన్న కారణంగా రాబోయే రెండు ఆదివారాలు మే 26 జూన్ 2 వ తేదీలలో కూడా వారపు సంతను రద్దు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రత్యామ్నాయ మార్గాలు లేక పోవటంతో రైతులు వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిందేనా అని వాపోతున్నారు.

బోయకొండ లో భక్తుల రద్దీ

విశాలాంధ్ర- చౌడేపల్లి: మండలం లోని ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మ సుదర్శించుకోవడానికి ఆంధ్ర కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో ఉదయం 6 గంటలకు బారులు తీరారు వర్షం సైతం లెక్కచేయకుండా అమ్మవారిని దర్శించు కోవడానికి మొక్కులు తీర్చుకోవడానికి ముడుపులతో క్యూలైన్లను మహిళలు అధిక సంఖ్యలో వచ్చారు ఆదివారంసెలవు రోజు కావడం అయినందువల్ల స్కూల్ విద్యార్థులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్న ప్రధాన అర్చకులు అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు భక్తులకు ఏ ఇబ్బంది కలగకుండా ఆలయ ఈవో చంద్రమౌళి త్రాగునీరు తీర్థప్రసాదాలు అందరికీ అందేలా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు అర్చకులు గంగిరెడ్డి కృష్ణప్ప సుధాకర్ రాము రాజన్న ప్రసాద్ చిన్న గంగిరెడ్డి ఆలయ సిబ్బంది రామనాథం కృష్ణారెడ్డి సుధాకర్ రెడ్డి సురేంద‌ర్ రెడ్డి సూరి వీరు కుమార్ తాతయ్య పాల్గొన్నారు ఆలయ కార్యాలయం 90% పూర్తయిందని ఆలయ చైర్మన్ నాగరాజు రెడ్డి తెలిపారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1982-83 వ సంవత్సరంలో 10వ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు అప్పటి గురువులను ఘనంగా సన్మానించారు. గురువులు సుబ్రహ్మణ్యం, లలిత, శారద, శకుంతల, తదితరులను పూలమాలతో గౌరవించి పట్టు వస్త్రాలు అందజేసి గురువుల నుంచి ఆశీర్వచనం పొందారు .గంగాధర నెల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గడచిన విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్, పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు సైతం విద్యాసామగ్రిని అందజేశామన్నారు. రానున్న విద్యా సంవత్సరంలో గంగాధర నెల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మెరుగైన వసతుల కోసం చేయూతనందిస్తున్నట్లు పూర్వ విద్యార్థులు ప్రభాకర్ రెడ్డి ,లోకనాథరెడ్డి, చంద్రన్, నిత్యానందం నాయుడు, రవీంద్రనాయుడు, జయచంద్ర నాయుడు, రెడ్డప్పరెడ్డి, ఉషశ్రీ భారతి, కళ్యాణి ,పప్పీ, కస్తూరి తో పాటు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొని గంగాధరనెల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం ప్రతి సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు చేయూతనందిస్తామని తెలిపారు.

సబ్సిడీలో వేరుశెనగ విత్తనాలు పంపిణి

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లి : మండలంలో కొనసాగుతున్న 18 ఆర్ బి కేలకు వేరుశెనగ విత్తనాలు ఈ నెల 23 నుండి రైతులకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయని అగ్రికల్చర్ అధికారి వి.గీతాకుమారీ ఆదివారం తెలిపారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బైరెడ్డిపల్లి మండలానికి 2015 క్వింటాల్ వేరుశెనగ విత్తనాలు రావడం జరిగింది. ఒక్కొక్క రైతుకు ఒక బస్తా మాత్రమే ఇవ్వడం జరుగును.ఒక బస్తా ధర రూ 1710 అని ఒక బస్తా వేరుశెనగ విత్తనాలు కావాలంటే కచ్చితంగా రైతుకు సంబంధించిన పాసు పుస్తకం తీసుకోరావాలని కోరారు. మండలంలో వర్షాధారణతో సాగు చేస్తున్న రైతన్నల భూమి సుమారు 3500 ఎకరాలు ఉన్నట్టు తెలిపారు. అవసరమైన రైతన్నలు మాత్రమే వేరుశెనగ విత్తనాలు కొనుక్కోవాలన్నారు. వేరుశెనగ కోసం వచ్చే రైతన్నలు కచ్చితంగా ఆర్ బి కె లో పంట ధ్రువీకరణ ఇవ్వాలన్నారు. వేరుశెనగ విత్తనాలు కోనుక్కొనే రైతన్నలకు ఒక ముఖ్య గమనిక ఇక్కడ గమనించకపోతే మీకు ప్రభుత్వం ద్వారా వచ్చే రాయితీ కట్ అవుతాయన్నారు. మీరు వేరుశెనగ పంట వేస్తామని అందులో వేరే పంట వేస్తే ..ఈ క్రాపింగ్ కు రైతు భరోసా సిబ్బంది వస్తే అందులో లోపాలు తేలితే కచ్చితంగా ప్రభుత్వం నుండి వచ్చే సబ్సిడీ లు కట్ అవుతాయన్నారు. అదేవిధంగా వేరుశెనగ విత్తనాలు కావాల్సిన రైతన్నలు సంబంధిత రైతు భరోసా కేంద్రాల్లో సోమవారం,మంగళవారం, రిజిస్ట్రేషన్ చేసుకో వాలన్నారు. 40 శాతం సబ్సిడీ తో రైతన్నలకు వేరుశెనగ విత్తనాలు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఒక పాసు పుస్తకానికి ఒక బస్తా మాత్రమే ఇవ్వడం జరుగును.ఎన్ని ఎకరాలు ఉన్న ఒక బస్తా కే పరిమితం. నెలకొన్న సమస్యలు ఉన్నతాధికారులకు తెలియబరిచి రెండోసారి విత్తనాలు వస్తే మళ్ళీ ఇవ్వడానికి కృషి చేస్తామన్నారు.

దాడిలో గాయపడిన తెదేపా కార్యకర్తలను పరామర్శించిన బి ఎం కిషోర్ గౌడు

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం, బాపలనత్తం గ్రామంలో వైకాపా నేతల దాడిలో గాయపడిన టిడిపి కార్యకర్తను మండల అధ్యక్షులు కిషోర్ గౌడు, ప్రధాన కార్యదర్శి సుబ్రమణ్యం శెట్టి వారి నివాసాల వద్దకు వెళ్లి ఆదివారం పరామర్శించారు. ఎన్నికల సందర్భంగా నెల్లిపట్ల పోలింగ్ కేంద్రం వద్ద వైకాపా, తెదేపా నాయకుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో పోలింగ్ ముగిశాక వైకాపా నాయకులు దారి కాపు కాచి టిడిపి నేతల పై కర్రలతో రాళ్లతో దాడి చేసి గాయపరిచారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన బాపలనత్తం గ్రామానికి చెందిన కేశవులును వైద్యులు తిరుపతి రుయాకు రెఫర్ చేశారు. దీంతో తిరుపతి రుయాలో చికిత్స పొందుతున్న కేశవులు ఇంటికి రావడంతో అతన్ని కలిసి ఆరోగ్యం క్షేమాలు గురించి అడిగి తెలుసుకొన్నారు .ఈ కార్యక్రమంలో నెల్లిపట్ల పంచాయతీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

టిడిపివి కుట్ర పూరిత ఆరోపణలు:మంత్రి పెద్దిరెడ్డి

(మొదటి పేజీ తరువాయి) పప్పు అనేది ఎద్దేవా చేశారు. దేవినేని ఉమామహేశ్వరరావు ఐదేళ్ళుగా ఇరిగేషన్ మంత్రిగా పనిచేసి సీటు తెచ్చుకోలేక పోయావు ఎమ్మెల్యే సీటు తెచ్చుకోలేని నువ్వు కూడా మాట్లాడుతావా అని అన్నారు.2013 నుంచి ఆఫ్రికాలో మేము వ్యాపారం చేస్తున్నాము.వాహనాలు తరలిస్తోంది అక్కడికే అని, మేము వ్యాపారాలు చేసుకుంటూ రాజకీయాల్లో ఉన్నాము.విదేశాలకు పారిపోతున్నాము అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. బీజేపీ నాయకురాలు పురంధేశ్వరి కి హైదరాబాద్ లో ఓటు ఉంది. చంద్రబాబు కు హైదరాబాద్ లో ఓటు పెట్టుకుని ఇక్కడ రాజకీయం చేస్తున్నారని, నేను విద్యార్థి దశ నుంచి విద్యార్థి విభాగం నాయకుడిగా చంద్రబాబు కి పోటీగా నిలబడి నాని తెలిపారు. జూన్ 4వతేదీ ఎన్నికలు ఫలితాలు తర్వాత మీరు ఎక్కడ ముఖాలు పెట్టుకుంటారో చూడాలని వుంది అని అన్నారు. పోలింగ్ శాతం పెరగడానికి మహిళలే కారణం, ఐ ప్యాక్ టీం కూడా ఇదే చెప్పిందన్నారు. అందరి కృషి వల్లే మేము ఎక్కువ సీట్లు సాధించి విజయం సాధిస్తామని ధీమా వ్యక్తంచేశారు. చంద్రబాబు నాయుడు ఒత్తిడి వల్లే ఘర్షణలకు కారణమన్నారు.

ఘనంగా ముగిసిన శ్రీ పద్మావతి పరిణయోత్సవాలు

- భక్తులను విశేషంగా ఆకట్టుకున్న భక్తి వాద్య సంగీతం

విశాలాంధ్ర-తిరుపతి: శ్రీ పద్మావతి శ్రీనివాసుల పరిణయ మహోత్సవాలు ఆదివారం తిరుమలలో ఘనంగా ముగిసింది. సాయంత్రం శ్రీవారి ఆలయం నుండి స్వామివారు గరుడవాహనంపై, దేవేరులు పల్లకీపై ఊరేగింపుగా బయల్దేరి నారాయణగిరి ఉద్యానవనంలోని పద్మావతీ పరిణయోత్సవ మండపానికి వేంచేపు చేశారు.ముందు రెండురోజుల మాదిరే ఎదుర్కోలు, పూల చెండ్లాట, నూతన వస్త్ర సమర్పణ తదితర కల్యాణ వేడుకలు ఘనంగా ముగిసిన తరువాత కొలువు జరిగింది. వెంటనే ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్వణవేదాలను పారాయణం చేశారు. కళాకారులు మంగళకరంగా సంగీత, మేళ, తాళ వాయిద్యాలను ప్రదర్శించారు. ఇందులో భైరవి, నళినకాంతి, శంకరాభరణం, హిందూస్థాని, ఖరహరప్రియ,నీలాంబరి రాగాలను సుమధురంగా పలికించారు. తర్వాత బెంగళూరుకు చెందిన శ్రీ రఘురామకృష్ణ బృందం వేంకటాచల నిలయం, తందనానా ఆహి వంటి.... అన్నమాచార్య సంకీర్తనలు, దాస పదాలైన, భాగ్యద లక్ష్మీ బారమ్మ, దాసన మాడికో ఎన్న స్వామీ...వంటి కీర్తనలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి.అనంతరం స్వామి దేవేరులతో కలిసి ఊరేగుతూ ఆలయ ప్రవేశం చేశారు. దీంతో మూడురోజుల పద్మావతీ పరిణయోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యకమంలో టిటిడి ఈవో ఎవి.ధర్మారెడ్డి శ్రీవారి ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

గ్రామాలు ప్రశాంతంగా ఉండాలి: ఎస్సై

విశాలాంధ్ర-దొరవారిసత్రం: తురవారిసత్రం మండల పరిధిలోని పోలిరెడ్డి పాలెం, మావిలపాడు, తనయాలి అక్కరపాక తదితర గ్రామాల్లో ఆదివారం ఎస్సై తిరుమల రావు సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఇదేవిధంగా ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అయ్యే వరకు ఎలాంటి గొడవలకు గాను హింసాత్మక చర్యలు చేయకూడదని ఆయన హెచ్చరించారు. గ్రామాలను ప్రశాంతంగా ఉంచాలని ఆయన కోరారు. ఎవరైనా నిబంధనలను పాటించకపోతే అలాంటి వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. గ్రామాలోని ప్రజలకు అవగాహన కల్పించారు.

కమ్మవారిపాళెం సర్పంచ్ పై దౌర్జన్యం

విశాలాంధ్ర-చిల్లకూరు: కమ్మవారిపాళెం సర్పంచ్ చిట్టేటి నారాయణ, గుత్తావారిపాళెం లోని తన ఇంట్లో ఆదివారం ఉన్న సమయంలో, మాజీ సర్పంచ్ నక్కా సుధాకర్, అనూప్ రెడ్డి మరి కొంతమంది వచ్చి, గతంలో వారిపై నారాయణ రెవెన్యూ వారికి ఇచ్చిన ఫిర్యాదు ను వెనక్కి తీసుకోవాలని, తాహాశీల్దారు కార్యాలయానికి రావాలని తనపై వారు దౌర్జనానికి దిగడం జరిగింది అని నారాయణ తెలిపారు. ఈ క్రమంలో గ్రామస్తులు తమ సర్పంచ్ కి మద్దతు పలకడం పరస్పరం నెట్టుకొనడంతో ఘర్షణ వాతావరణం నెలకొనడం , ఇరువర్గాల వారు పోలీసు స్టేషన్ లో ఫిర్యాదులు చేసుకున్నారు. పోలీసువారు తగు చర్యలు తీసుకోవలసి ఉంది. చిల్లకూరు స్టేషన్ రైటర్ నాపూరయ్యను ఫోనులో అడగగా ఫిర్యాదులు చేసారని , ఎస్ ఐ గారి ద్రుష్టి కి తీసుకుని వెళ్ళి, అనంతరం తదుపరి ఏ విషయం తెలియపరచడం జరుగుతుందన్నారు.

మట్టిని మాయం చేస్తున్నారు

యథేచ్ఛగా అక్రమ తవ్వకాలు -నిద్రావస్థలో అధికార యంత్రాంగం

విశాలాంధ్ర-తొట్టంబేడు : బడా వ్యాపారులు సొంత లాభం కోసం మట్టిని మాయం చేస్తున్నారు. చెరువులు, ప్రభుత్వ భూముల నుంచి నిత్యం వందలాది లారీల మట్టిని అక్రమంగా తీసుకెళుతున్నారు. ఇంత జరుగుతున్నప్పటికీ రెవిన్యూ యంత్రాంగం కానీ... నీటి పారుదలశాఖ అధికారులు కానీ ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. ప్రకృతి సంపదను హరించి వేస్తున్నప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం మౌనంగా ఉండటం వెనుక ఆంతర్యమేమిటో వారికే తెలియాలి. తొట్టంబేడు మండలంలో మట్టి వ్యాపారం మూడు పువ్వులు... ఆరు కాయలుగా విరాజిల్లుతోంది. 'రియల్' వ్యాపారులు, రోడ్ల నిర్మాణం చేసే వారు ప్రభుత్వ భూములు, చెరువుల నుంచి యథేచ్ఛగా మట్టిని తరలించక పోతున్నారు. మట్టి తవ్వకాలకు అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు లేవు. అయినా 'రియల్' వ్యాపారులు ఇష్టారాజ్యంగా మట్టిని తీసుకెళ్లి తమ వెంచర్లను చదును చేసుకుంటున్నారు. బసవయ్యపాళెం చెరువును 'రియల్' వ్యాపారులు ఇప్పటికే సగానికి పైగా తోడేశారు. అధికారులు అడ్డుకోవడానికి యత్నిస్తే... వారు రాజకీయ నేతల పేర్లు చెబుతున్నారు. ఇక రేణిగుంట-నాయుడుపేట మధ్య ప్రస్తుతం ఆరు లేన్ల రహదారి నిర్మాణ పనులు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ రహదారి నిర్మాణం కోసం సమీప ప్రాంతాల్లోని చెరువులు, తెలుగుగంగ కాలువ ఒడ్డు, ప్రభుత్వ భూముల నుంచి మట్టి అక్రమంగా తోడేస్తున్నారు. వీరు యంత్రాల సాయంతో సుమారు పది అడుగుల మేర మట్టి తీసేస్తున్నారు. మట్టి తవ్వాలంటే అధికారుల అనుమతి తప్పని సరి. అయితే అధికారుల అనుమతి లేకుండానే ఈ ప్రకృతి వనరును దోచేస్తున్నారు. మట్టిని గ్రామాలకు దూరంగా... రైతులకు ఉపయోగం లేని ప్రదేశాలలో అధికారుల అనుమతితో మట్టి తోడాలే కానీ... కాంట్రాక్టర్ల లాభాల కోసం ఎక్కడ పడితే అక్కడ తోడేస్తున్నారు. గ్రామీణులు, రైతులు అభ్యంతరం చెబితే వారి మాట ఖాతరు చేయడం లేదు. అడ్డుకోవడానికి యత్నిస్తే దౌర్జన్యాలకు దిగుతున్నారు. ఇప్పటికే తాటిపర్తి, కల్లిపూడి, సాంబయ్య పాలెం, బసవయ్యపాళెం, తొట్టంబేడు, లింగమనాయుడుపల్లి, రౌతుసూరమాల తదితర గ్రామాల పరిధిలో చెరువులు, ప్రభుత్వ భూముల్లో పెద్ద మొత్తంలో మట్టిని తోడేశారు. కాంట్రాక్టర్లతో కొంతమంది అధికారులు లాలూచీ పడ్డారనే ఆరోపణ కూడా ఉంది. సాధారణంగా ఏ పంచాయతీలో అయినా చెరువుల నుంచి మట్టిని తవ్వి తీసుకురావాలంటే సంబంధిత పంచాయతీకి రాయల్టీ ఛార్జీలను చెల్లించాలి. పంచాయతీ అనుమతి కూడా తీసుకోవాలి. అయితే అలాంటిది ఏమీ జరగడం లేదు. తొట్టంబేడు మండలం రౌతుసూరమాల గ్రామ సమీపంలో ఉన్న శివరామపురం చెరువు కింద సుమారు 70 ఎకరాల ఆయకట్టు ఉంది. ప్రస్తుతం ఈ చెరువు నుంచి సుమారు పది అడుగుల పైగా మట్టిని తవ్వి టిప్పర్ల ద్వారా రోడ్డు పనులకు తరలించేశారు. సాధారణంగా చెరువులో నుంచి మట్టిని సేకరించాలంటే ముందస్తుగా ఇరిగేషన్ శాఖ అధికారులు అనుమతి తీసుకోవాలి. అయితే ఇక్కడ ఎలాంటి అనుమతి తీసుకోలేదు. తాటిపర్తి, పొయ్య చెరువుల నుంచి కూడా ఇలానే మట్టిని అక్రమంగా తవ్వేశారు. చెరువుల్లో మట్టి అక్రమంగా తవ్వేస్తున్నప్పటికీ నీటిపారుదలశాఖ అధికారులు చర్యలు తీసుకోక పోవడం విమర్శలకు తావిస్తోంది. ఉన్నతాధికారులైనా స్పందించి మట్టి అక్రమ రవాణాను అరికట్టాల్సి ఉంది.

తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

శ్రీవారి దర్శనం కోసం 24 గంటలు - టీటీడీ విస్తృత ఏర్పాట్లు

విశాలాంధ్ర - తిరుపతి :తిరుమలలో గత మూడు రోజులుగా కొనసాగుతున్న భక్తుల రద్దీ, ఆదివారం కూడా ఔటర్ రింగ్ రోడ్డు లోని అక్టోపస్ వద్ద నుండి క్యూ లైన్లు కొనసాగుతున్నాయి.వేసవి సెలవులతో పాటు వారాంతపు రద్దీతో దేశం నలుమూలల నుండి తిరుమలకు వచ్చిన భక్తులతో పోటెత్తింది. దేశవ్యాప్తంగా విద్యార్థులకు దాదాపు అన్ని పరీక్షలు పూర్తయినందున సాధారణంగా మే నెలలో అధిక రద్దీ ఉంటుంది. ఇందులో భాగంగా వేసవి సెలవుల రద్దీ శుక్ర, శని, ఆదివారాలలో గరిష్ట స్థాయికి చేరుకుంది.టిటిడి ఈవో ఏవి ధర్మారెడ్డి ఆదేశాల మేరకు, జేఈవో వీరబ్రహ్మం ఆధ్వర్యంలో ఇంజినీరింగ్, ఆరోగ్యం, అన్నప్రసాదం, విజిలెన్స్, వైద్య శాఖల ఉన్నతాధికారులు భక్తుల సౌకర్యాలను, క్యూ లైన్లను నిరంతరాయంగా పర్యవేక్షిస్తున్నారు.మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనం, తిరుమలలోని అన్న ప్రసాద కౌంటర్లు, నారాయణగిరి ఉద్యానవనాలలో పాటు భక్తుల రద్దీ అధికంగా ఉండే ప్రాంతాలలో ఆహారం, పాలు, త్రాగు నీరు అందించేందుకు టీటీడీ విస్తృతమైన ఏర్పాట్లు చేసింది. శ్రీవారి సేవకులు అన్నప్రసాదం, ఆరోగ్య, విజిలెన్స్ విభాగాలపై ప్రత్యేక దృష్టి సారించి అన్ని కీలక ప్రదేశాల్లో దాదాపు 1500 మంది 24/7 సేవలందిస్తున్నారు. కృష్ణ తేజ సర్కిల్ వరకు వివిధ ప్రాంతాలలో నిరంతరాయంగా అన్నప్రసాదాలు, తాగునీరు పంపిణీ చేస్తున్నారు. వైద్యబృందాలు బ్యాటరీ వాహనాల ద్వారా భక్తులకు అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను సరఫరా చేస్తున్నారు.ఆదివారం సాయంత్రం 5 గంటల నివేదికల ప్రకారం ఆక్టోపస్ సర్కిల్‌లో లైన్‌లోకి ప్రవేశించే భక్తులకు దాదాపు 24 గంటల సమయం పడుతోంది.

ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభించిన సర్పంచ్

విశాలాంధ్ర - గుడిపేల: గుడిపాల మండలం రామభద్రాపురం గ్రామపంచాయతీ నందు తాగునీటి బోరు మోటర్ కి గ్రామపంచాయతీ మరియు కేంద్ర ప్రభుత్వ జల జీవన్ మిషన్ నిధులు 3.5 లక్షల రూపాయిలు కర్చు చేసి నూతన సర్వీసు మరియు ట్రాన్సార్మర్ అమర్చడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ గోళ్ళ హరిణి, హేమాద్రి నాయుడు, 189 కొత్తపల్లి సబ్ స్టేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ కరీముల్లా, లైన్ మాన్ సురేష్, పంచాయతీ ఎనర్జీ అసిస్టెంట్ కాళిదాస్ గ్రామస్తులు సందీప్ చౌదరి శేఖర్ ,శేషాచలం, గణేష్ సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో టాక్సీవాలాల దోపిడి

చోద్యం చూస్తున్న ట్రాఫిక్ పోలీసులు

విశాలాంధ్ర - తిరుపతి :తిరుమలలో ఇటీవల టాక్సీవాలాల ఆగడాలు శృతి మించుతున్నాయి. భక్తులను అధిక చార్జీలు వసూలు చేసి దోచుకుంటున్నారు. తిరుమల కొండపై రద్దీ పెరగడంతో వాహనాల పార్కింగ్ స్థలాలు సరిపోవు . దీంతో ఎక్కడపడితే అక్కడ రోడ్లపై వాహనాలను పార్కింగ్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. రద్దీ విపరీతంగా పెరిగి రోడ్ల పైన భక్తులు నడుచుకుంటూ వెళ్తున్న పరిస్థితిని కూడా గమనించకుండా స్థానిక టాక్సీవాలాలు జీపులు, కార్లును దురుసుగా నడుపుతూ భక్తులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ట్రాఫిక్ ను నియంత్రించాల్సిన ట్రాఫిక్ పోలీసులు తూతూ మంత్రంగా విధులు నిర్వహిస్తూ ఉండడంతో టాక్సీ వాలాలు చెలరేగిపోతున్నారు. ఈ పరిస్థితి రాత్రి 10 గంటల పైన మరి ఎక్కువగా ఉంటోంది . తిరుమలలో డ్రాపింగ్ల పేరుతో ఇష్టం వచ్చినట్లు అధిక ధరలు వసూలు చేస్తూ భక్తులను దోచుకుంటున్నారు. భక్తులకు తిరుమలలోని ప్రాంతాలు తెలియకపోవడంతో పక్కనే ఉన్న ప్రదేశాన్ని కూడా చాలా దూరం ఉన్నట్లు తెలిపి భక్తుల నుంచి విపరీతంగా డబ్బులు గుంజుతున్నారు. ఈ పరిస్థితి ఎక్కువగా లేపాక్షి సర్కిల్, శ్రీవారి మెట్టు ఎంబీసీ ఏరియా, వరాహా స్వామి రెస్ట్ హౌస్, వెంగమాంబ, పాత అన్నదానం భవనం ముందు చోటు చేసుకుంటున్నాయి. తిరుమల నుండి తిరుపతికి వెళ్లడానికి ఏకంగా ఒక్కొక్కరికి రూ.150 నుండి 200 వరకు వసూలు చేస్తున్నట్లు భక్తులు వాపోతున్నారు. వీటన్నింటినీ నియంత్రించాల్సిన ట్రాఫిక్ పోలీసులు చోద్యం చూస్తున్నట్లు భక్తులు వాపోతున్నారు.

మండలంలో వర్షం

ఒక్కసారిగా చల్లబడిన వాతావరణం

విశాలాంధ్ర - సోమల :సోమల మండలం లో శనివారం సాయంత్రం జోరు వాన కురిసింది. సోమల మండలంలో ఉరుములు మెరుపులతో కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాల్లో జలమయం అయినది. వర్షం పడడం వలన వేరు శెనగ విత్తనాలు వేసే రైతులు దుక్కులు దున్నేందుకు రైతులు సిద్ధమవుతున్నారు

ఘనంగా ఫుట్‌బాల్ శిక్షణ ముగింపు కార్యక్రమం

విశాలాంధ్ర - రేణిగుంట : జీవాగ్రామ్ మైదానంలో జీవాగ్రామ్ ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యువతి యువకులకు పిల్లలకు ఉచితంగా నిర్వహించిన ఫుట్బాల్ శిక్షణ ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముందుగా సెయింట్ లూక్ లూథరన్ చర్చ్ సంఘ పాస్టర్ రెవరెండ్ కె.పి. లూథర్ బాబు ప్రార్థన చేసి ప్రారంభించారు. రేణిగుంట మండలం గాజులమండ్యం పంచాయతీ జీవాగ్రామ్ మైదానంలో ఆదివారం సాయంత్రం జీవాగ్రామ్ ఫుట్బాల్ అసోసియేషన్ యువకులు ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం సాయంత్రం శిక్షణ పొందిన పిల్లలు, యువతి యువకులు నామిక్ వాయిస్ ఒకలను ఎట్లగా విభజించి మ్యాచ్లను నిర్వహించి అందులో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమం కు అతిథులుగా పాస్టర్లు సన్నీ, సతీష్ , నోవా లు పాల్గొన్నారు. జీవాగ్రామ్ ఫుట్బాల్ అసోసియేషన్ కమిటీ ఈ శిక్షణ కార్యక్రమంకు వివిధ రకాలుగా సహాయం చేసిన హైకోర్టు న్యాయవాది పేరూరు మునిరెడ్డి , ఎం కరుణాకర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సంవత్సరం ఈ శిక్షణ కార్యక్రమంలో సుమారు వందమందికి పైగా శిక్షణ తీసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని కమిటీ హర్షం వ్యక్తం చేసింది వచ్చే సంవత్సరం ఇంకా ఘనంగా ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. యువతలో ఫుట్బాల్ పై మక్కువ పెంచి మానసిక , శారీరక దారుఢ్యాన్ని పెంచే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు సుధాకర్, దయాబాబు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సత్యవేడు మండలంలో దారి మళ్లుతున్న రేషన్ బియ్యం

ప్రతిరోజు ఆటోలు,మినీవ్యాన్లు ద్వారా అక్రమంగా తరలిస్తున్న స్మగ్లర్లు

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలంలో రేషన్ బియ్యం దారి మళ్లుతోంది.నిరుపేదల ఆకలి మంటలను తీర్చడానికి ప్రభుత్వం రేషన్ బియ్యంను గతంలో చౌక దుకాణాల ద్వారా పంపిణీ చేస్తుండగా ప్రస్తుతం వాహనాల ద్వారా రేషన్ బియ్యం లబ్ధిదారులకు అందజేయడానికి డోర్ డెలివరీ విధానం అమల్లో ఉంది.అయితే ఇది కూడా సక్రమంగా అమలు కాకపోవడంతో చాలా చోట్ల మళ్లీ యధావిధిగా చౌక దుకాణాల వద్దకు వెళ్లి లబ్ధిదారులు రేషన్ బియ్యం తెచ్చుకునే పరిస్థితి వచ్చింది.కానీ లబ్ధిదారులకు రేషన్ బియ్యం అందగానే కొందరు గద్దల వాలిపోతున్నారు.సత్యవేడు మండలానికి చెందిన వారే కాక, నాగలాపురం మండలానికి చెందిన కొందరు రేషన్ బియ్యాన్ని విచ్చలవిడిగా సేకరిస్తున్నారు.కిలో బియ్యం ఏడు రూపాయల చొప్పున కొనుగోలు చేసి వాటిని అప్పటికప్పుడే బియ్యం స్మగ్లర్ల వద్దకు తీసుకెళ్లి కిలో పదిరూపాయలు చొప్పున అమ్ముతున్నారు. పైగా ఆంధ్ర రేషన్ బియ్యంతో పాటు తమిళనాడుకు చెందిన బియ్యం కూడా సేకరిస్తున్నారు.ప్రధానంగా పట్టణంలోనే శ్రీకాళహస్తి మార్గం,గాంధీ రోడ్లో తిష్ట వేసిన ఇద్దరూ బియ్యం స్మగ్లర్లు ప్రతిరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు గ్రామీణ ప్రాంతాల నుంచి సేకరిస్తున్న బియ్యాన్ని మూడో కంటికి తెలియకుండా ఒకచోట నిలువ ఉంచుకొని పొద్దుపోతే ఆటో,మినీవ్యాన్ ద్వారా 10,15 బస్తాలు సూళ్లూరుపేట వంటి ప్రాంతాలకు తరలిస్తున్నారు.రేషన్ బియ్యం గమ్యస్థానానికి సవ్యంగా చేరడానికి సంబంధించిన అధికారులకు స్మగ్లర్లు నెలసరి మామూళ్లు ఇస్తున్నట్లు సర్వత్ర ఆరోపణలు ఉన్నాయి.ఇలా ప్రతిరోజు లక్షల రూపాయల విలువచేసే క్వింటాల కొద్ది బియ్యం అక్రమంగా తరలిస్తూ బియ్యం స్మగ్లర్లు లక్షలకు లక్షలు పడగలెత్తుతున్నారు.ప్రతిరోజు ఆటో,మినీవ్యాన్ ద్వారా అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న సంబంధిత రెవిన్యూ అధికారులు ప్రేక్షక పాత్ర వహించడం పట్ల సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.పైగా అప్పుడప్పుడు స్మగ్లర్లు అక్రమంగా నిలువ ఉంచిన రేషన్ కేంద్రాలపై విజిలెన్స్ అధికారులు దాడులకు పూనుకుంటున్న ప్రయోజనం లేకపోతోంది.దీనిపై మొక్కుబడిగా కేసులు నమోదు చేసి స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని రెవెన్యూ అధికారులకు అప్పజెప్పి చేతులు దులుపుకుంటున్నారు.అసలు రేషన్ బియ్యం ఎవరు సేకరిస్తున్నారు? అక్రమంగా ఎక్కడికి తరలిస్తున్నారు? వాహనాల యజమానులు ఎవరు? తదితరాంశాలపై లోతైన విచారణ చేయకుండానే తూతూ మంత్రంగా కేసులు నమోదు చేయడం విమర్శలకు దారి తీస్తోంది.లక్ష రూపాయలు విలువ చేసే రేషన్ బియ్యాన్ని సులూరుపేట వంటి ప్రాంతాలకు తరలించడం షరా మామూలుగా మారుతుంది.అక్కడ బడా స్మగ్లర్ల వద్దకు రేషన్ బియ్యం చేరగానే వాటిని పెద్ద ఎత్తున పాలిష్ చేసి ఆకర్షణీయమైన గోనెసంచలో నింపి నకిలీ బ్రాండ్లతో విక్రయించి కోట్ల రూపాయలు ఆర్జిస్తున్నారు.సత్యవేడు మండలంలో విచ్చలవిడిగా రేషన్ బియ్యం అక్రమంగా తరలిపోతున్న సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఉండడం పట్ల పలు అనుమానాలు కలుగుతున్నాయి.ఇప్పటికైనా సంబంధిత అధికారులు దీనిపై స్పందించి పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం దారి మళ్లకుండా తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

పలమనేరులో గెలుపు అధికార పార్టీదేనా

ప్రతిపక్షానికి మహిళలు దూరమయ్యారా... -మహిళలు ఎవరి వైపు.. -సంక్షేమాన్ని బలపరిచారా.. -అబద్ధాలను నమ్మారా...

విశాలాంధ్ర - తిరుపతి : చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం జిల్లాలోనే ఓ ప్రత్యేక స్థానం.2024 జరిగిన ఎన్నికల్లో గెలపోటములపై జోరుగా చర్చలు గతంలో రాజకీయ కుటుంబం నుంచి తెదేపా అభ్యర్థి అమర్నాథ్ రెడ్డి బరిలో నిలిచారు.ఏ రాజకీయ ప్రాతినిధ్యం లేని వి.కోట మండలం తోటకనమ గ్రామం నుండి వైకాపా అభ్యర్థిగా డాక్టర్ వెంకట గౌడ నిలబడ్డారు.గతంలో రాజకీయ ఉద్దండుడంటూ పేరున్న అమర్నాథరెడ్డిని మట్టి కల్పించాడు.నియోజకవర్గ చరిత్రలోనే 32,000 పైచిలుకు ఓట్లతో అత్యధిక మెజారిటీతో గెలుపు బాగుట ఎగరేశారు.అయితే ప్రస్తుత ఎన్నికల్లోను ఇద్దరే బరిలో నిలిచారు.గతంలో పరిశ్రమల శాఖ మంత్రిగా ఉన్న అమర్నాథ్ రెడ్డి నియోజకవర్గంలో పరిశ్రమలు స్థాపనకు చొరవ చూపలేదు. శంకుస్థాపనలతో చేతులు దులుపుకున్నారన్న ఆరోపణలు వెళు వెత్తాయి.పార్టీలు మారడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య అంటూ ప్రజల్లో పుకార్లు ఉండేవి.ఆయనపై నమ్మకం సన్నగిల్లింది.వయసు మీద పడడంతో ఎమ్మెల్యేగా ఉన్న గ్రామాల్లో పర్యటించలేదు.ప్రజల సమస్యల్ని పరిష్కరించలేదు.దీంతో ఎన్నికల్లో ఓటమిని మూటగట్టుకున్నారు. అయితే ప్రస్తుతం ఎమ్మెల్యేగా గెలిచిన వెంకటే గౌడ గడపగడపకు ఎమ్మెల్యే కార్యక్రమం కింద నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోనూ పర్యటించారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పసిగట్టారు. పరిష్కారానికి శ్రీకారం చుట్టారు.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాల్ని ప్రవేశపెట్టింది.ప్రతి పథకం ద్వారా ప్రతి కుటుంబము లబ్ధి పొందింది.నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలకు రహదారులు నిర్మాణం చేపట్టారు.సిసి రోడ్లు,తారు రోడ్ల సైతం వేయించారు.ఇంటి స్థలాలు లేని పేదలకు స్థలాల పంపిణీకి చర్యలు చేపట్టారు.అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షే మాన్ని అందించారు.వేల సంఖ్యలో గృహ మంజూరు చేయించారు.భూ పంపిణీ పథకం కింద పట్టాలు పంపిణీ చేశారు.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అమ్మ ఒడి,ఆసరా, చేయూత, ఇళ్ల వద్దకే పింఛను, వివిధ వారీగా డ్వాక్రా రుణాల చెల్లింపు తదితర పథకాలు ప్రజల్లో నాటుకుపోయాయి.మహిళల్లో ప్రజా సంక్షేమ పథకాలు అందించిన వారికే పట్టం కడతామంటూ చర్చలు గ్రామాల్లో నెలకొన్నాయి..ప్రతిపక్ష నాయకుడి హామీలను అలవికాని హామీలుగా మహిళలు మాట్లాడుకోవడం గమనార్హం. ప్రస్తుత ప్రభుత్వం ఇస్తున్న పథకాలతో రాష్ట్రం శ్రీలంక అవుతుందని మాట్లాడిన ప్రతిపక్షం అదే బతకాలని కొనసాగిస్తామని మరింతగా పెంచుతామని మాట్లాడడం విడ్డూరంగా ఉందని మహిళలు గుసగుసలాడుతున్నారు.గత కాలంలో ఇలాంటి సంక్షేమం ఎందుకు అందించలేదంటూ ప్రజలు చర్చించుకోవడం కోసమెరుపు ఇలాంటి మోసపూరిత హామీలకు లొంగబోమంటూ మహిళలు మాట్లాడుకున్నారు.నియోజకవర్గంలో అత్యధికంగా మహిళా ఓటర్లు ఉన్నారు.సంక్షేమ పథకాలు అందుకున్న మహిళలు తమ వైపే నిలబడ్డారని వైకాపా అభ్యర్థి వెంకట గౌడ దీమా వ్యక్తం చేస్తున్నారు.ప్రజా వ్యతిరేక విధానాలతో ఓటర్లు తమ వైపే నిలబడ్డారని తెదేపా అభ్యర్థి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతున్నారు.ఏది ఏమైనా ఎన్నికలకు ముందు రోజు ఓటర్లకు నగదు పంపకాలు జోరుగా జరిగాయి.ఓ పార్టీ వారు సెలక్ట్ చేసుకుని కొందరికి పంపకాలు చేపట్టారు.ఇంకో పార్టీ వారు పార్టీతో సంబంధం లేకుండా అందరికీ పంపకాలు చేపట్టారు.దీంతో నోట్లు తీసుకున్న ఓటర్లు వారికే ఓటు వేసినట్టు ఎవరికి వారు మాట్లాడుకుంటున్నారు.ఏది ఏమైనా నోట్ల కట్టలే అభ్యర్థుల గెలుపోటములను నిర్ణయిస్తాయని నియోజకవర్గంలో జోరుగా చర్చ నడుస్తుంది.సంక్షేమ పథకాలు అందించిన ప్రభుత్వానికి అతి తక్కువ 1000 నుండి 2000 వేల మెజారిటీతో గెలుపు దక్కుతుందని ప్రజలు మాట్లాడుకుంటున్నారు.జూన్ 4 న అభ్యర్థుల భవితవ్యం తేలనుంది.

అలరించిన అన్నమయ్య కీర్తనలు

విశాలాంధ్ర - తిరుపతి : హిందూధర్మప్రచార పరిషత్ నెలవారీ సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం అన్నమాచార్య కళామందిరంలో పి. రాగసుధ ఆలపించిన అన్నమయ్య కీర్తనలు అద్భుతం రసరమ్యంగా సాగి రసజ్ఞ శ్రోతలను ఎంతగానో అలరించింది. ఈ సందర్భంగా శ్రీమన్నారాయణ, ఇందరికీ అభయంబులిచ్చు చేయి, రామభద్రరఘువీర, అప్పని వరప్రసాది, కేవల కృష్ణావతార, పద్మావతీ రమణి (రాగమాలిక) వంటి కీర్తనలను చక్కగా వినిపించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కచేరీకి వయోలిన్‌పై పి.

హేమకుమార్, తబలాపై వెంకటరమణ వాద్య సహకారం అందించారు. అనంతరం హిందూ ధర్మప్రచార పరిషత్ సిబ్బంది,పలువురు శ్రోతలు కళాకారులను అభినందించారు.

కల్పవృక్ష వాహనంపై శ్రీ గోవిందరాజస్వామివారి వైభవం

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన ఆదివారం ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామివారు కల్పవృక్ష వాహనంపై భక్తులను కటాక్షించారు.ఉదయం 7 నుండి 9 గంటల వరకు వాహనసేవ వైభవంగా జరిగింది. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాల కోలాటాలు, మంగళవాయిద్యాల నడుమ భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.ప్రకృతికి శోభను సమకూర్చేది చెట్టు. అనేక విధాలైన వృక్షాలు సృష్టిలో ఉన్నాయి. అందులో మేటి కల్పవృక్షం. ఇతర వృక్షాలు తమకు కాచిన ఫలాలను మాత్రమే ప్రసాదిస్తాయి. అలాకాక కల్పవృక్షం వాంఛిత ఫలాలనన్నింటినీ ప్రసాదిస్తుంది. సముద్రమథనంలో సంకల్ప వృక్షంగా ఆవిర్భవించిన దేవతావృక్షం కల్పవృక్షం. భక్తుల కోరికలు తీర్చే స్వామివారు ఈ కల్పవృక్షాన్ని అధిరోహించి భక్తులను అనుగ్రహిస్తాడు.అనంతరం ఉదయం 9.30 నుండి 10.30 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామివారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనాలతో అభిషేకం చేశారు.సాయంత్రం 5.30 నుండి 6 గంటల వరకు ఊంజల్‌సేవ వైభవంగా జరగనుంది. రాత్రి 7 నుండి 9 గంటల వరకు సర్వభూపాల వాహనంపై స్వామివారు భక్తులను కటాక్షించనున్నారు.మే 20న గరుడసేవ :శ్రీ గోవిందరాజస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి 7 నుండి 10 గంటల వరకు గరుడసేవ వైభవంగా జరుగనుంది. వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్‌స్వామి, ఆగమ సలహాదారులు సీతారామాచార్యులు, మోహన రంగాచార్యులు, ఆలయ డెప్యూటీ ఈవో శాంతి, సూపరింటెండెంట్ నారాయణ, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ రాధాకృష్ణ పాల్గొన్నారు.

వినికిడి యంత్రాలు పంపిణీ

విశాలాంధ్ర-గంగవరం : పలమనేరు నియోజకవర్గం లో వినికిడి సమస్య గల పిల్లలకు తెలుగు సాహిత్య సంస్కృతి సమితి కళామందిరంలో వినికిడి యంత్రాలను ఉచితంగా అందించారు. బెంగళూరుకి చెందిన జాయినింగ్ ద డాట్స్ ఫౌండేషన్ వారు ఆరు లక్షల రూపాయలు విలువ గల యంత్రాలను మొదటి విడతగా 18 మందికి అందించారు భవిష్యత్తులో వినికిడి సమస్య ఉన్న పిల్లలందరికీ అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో జె టి డి నిర్వాహకులు ధనంజయ విజయ్ తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్ష కార్యదర్శులు తులసినాథం నాయుడు, పుష్ప, డాక్టర్ మాధవ రాజారెడ్డి మండల విద్యాశాఖ అధికారులు వేణుగోపాల్ రెడ్డి బాల సుందరం, సాయి లీల, ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వర్ రెడ్డి భవిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానం నందు అన్నదానం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా సూళ్లూరుపేట లోని జిఎన్టి రోడ్, మహాదేవ నగర్ లో వెలసి ఉన్న విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 12వ ఆరాధన మహోత్సవంలో భాగంగా ఆదివారం పేదలకు అన్నదాన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు దీనికి ఉభయ దాతలుగా పి. చంద్రయ్య ఆచారి, మాధవ ఆచారి, భాస్కరాచార్యులు వ్యవహరించారు. స్వామివారికి రకరకాల పూలతో అలంకరణ చేశారు దీనికి విరాళాధాతగా ఎం. తిరుపతిరెడ్డి (గోమతి స్వీట్ స్టాల్) వ్యవహరించారు. శ్రీ డాన్స్ అకాడమీ వారిచే ఏర్పాటు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు చిట్టేటి పెరుమాలు మాట్లాడుతూ 17వ తారీకు నుండి 19 వ తారీకు వరకు ఈ ఆరాధన ఉత్సవాలను ఘనంగా నిర్వహించినందుకు తోడ్పడిన దాతలకు, కార్యక్రమంలో సహాయ సహకారాలు అందించిన మిత్రులకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బట్టా సుబ్రమణ్యం యాదవ్, సిహెచ్ రామదాసు, వేమన బోయిన చెంగయ్య యాదవ్, సిహెచ్ గజేంద్ర, అలవల వెంకట శ్రీనివాసులు, నల్ల గుంట మురళి తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి-ఘనంగా నివాళులు

విశాలాంధ్ర-తిరుపతి: దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి నేడు యశోద నగర్ లోని సిపిఎం జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళు లర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ దేశానికి రాష్ట్రానికి నేడు సుందరయ్య స్ఫూర్తిదాయక విధానాల ఆవశ్యకత పెరిగిందన్నారు. సుందరయ్య మన పక్క జిల్లా నెల్లూరు ప్రాంతంలోని అలగానిపాడు లో జన్మించి దేశం గర్వపడే విధంగా ప్రజా పోరాటాలు నడిపి కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాపలో నూ స్వాతంత్రోద్యమంలోనూ క్రియాశీలకంగా పని చేసిన వ్యక్తి సుందరయ్య ని అన్నారు.జమీందారీ విధానానికి వ్యతిరేకంగా పోరాటాలు వీర తెలంగాణ సాయుధ పోరాటం కుల వివక్షకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసినటువంటి మహోన్నత మైన వ్యక్తి సుందరయ్య ని అన్నారు.రాష్ట్రం పైన దేశం పైన స్పష్టమైన అవగాహన సమస్యల పట్ల అధ్యయనం చేయడంలో సుందరయ్య యొక్క వ్యక్తిత్వ మహోన్నతమైనది ఈనే పద్యంలోనే విశాలాంధ్రలో ప్రజారాజ్యం అనే గ్రంథం తెలుగు ప్రజల హృదయ స్పందనగా మారిందన్నారు.స్వాతంత్రానంతరం ప్రజాస్వామ్య వ్యవస్థ ఎన్నికలు అమలులోకి వచ్చిన తర్వాత 19 51 ప్రథమ పార్లమెంటులో కమ్యూనిస్టు పార్టీ ప్రధాన ప్రతిపక్షంగా అవతరించింది ఆంధ్రప్రదేశ్ తెలంగాణ నుండి ఎక్కువ మంది ఎంపీలు ఎన్నికయ్యారు సుందరయ్యే ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా ఎన్నికయ్యారని తెలియజేశారు.సిపిఐఎం పార్టీ ప్రధాన కార్యదర్శిగా రాష్ట్ర కార్యదర్శిగా ఎంపీ ఎమ్మెల్యేలుగా పనిచేసినటువంటి ఘనత ప్రజల తరఫున నిజాయితీగా మాట్లాడిన ఘనత సుందరయ్య గారికి దక్కుతుందన్నారు.పార్టీ కోసం ప్రజల కోసం తన దేవదాస్తిని ప్రజలకు పంచారని వివాహానంతరం పిల్లలు పుడితే ఉద్యమానికి ఆటంకం కలుగుతుందన్న ఉద్దేశంతో పిల్లల సైతం వద్దనుకుని కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకున్నటువంటి గొప్ప త్యాగశీలి లీల సుందరయ్య ని కొనియాడారు.అలాంటి మహోన్న తమైన వ్యక్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అడుగుజాడల్లో మేమంతా పయనిస్తామని ఆయన ఆశయాలు ముందుకు తీసుకెళ్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు భగత్ జై చంద్ర సాయి లక్ష్మి మాధవ్ కే వేణుగోపాల్ బుజ్జి ఎం డి శ్రీనివాసులు మల్లికార్జున్ రావు రవి అక్బర్ ప్రసన్న శ్రీనివాసులు పాల్గొన్నారు.

పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధనకు కృషి చేద్దాం

విశాలాంధ్ర-పలమనేరు : పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధనకు అంకితమై పని చేసినప్పుడే ఆయనకు నిజమైన నివాళులు అని సిపిఎం జిల్లా నాయకులు గిరిధర్ గుప్తా, ఓబుల్ రాజు,భువనేశ్వరి లు తెలిపారు.ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య 39 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.పుచ్చలపల్లి సుందరయ్య.. నిజాయతీకి మారుపేరుగా ఉదహరించే మహానా యకులలో ఒకరు. ఈయన 1913లో నెల్లూరు అలగానిపాడులో జన్మించారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని జైలుకెళ్లారు. కమ్యూనిస్టు పార్టీలో చేరి నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడారు. ప్రజాసేవకు నిబద్ధుడై పిల్లల్ని సైతం కనలేదు. చట్టసభలకు సైకిల్పై వెళ్లిన నిరాడంబరుడు. నిస్వార్థంగా ప్రజాసేవ చేసి చరిత్ర పుటల్లో నిలిచిన ఈ ఎర్రసూరీడు 1985 మే19న అస్తమించారు.సుందరయ్య జీవిత చరిత్ర కలిగిన అనేక పుస్తకాలు ఉన్నాయి నేటి యువకులు కమ్యూనిస్టు నాయకులు అధ్యయనం చేసి భవిష్యత్తులో పనిచేసినప్పుడే సుందరయ్య కు మనం ఇచ్చే నిజమైన నివాళులు అర్పించటం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలు గుర్తు చేసుకుంటూ పలువురు కొనియాడారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సభ్యులు శ్రీ రామయ్య, సంజయ్ శర్మ, నరసింహులు, లక్ష్మయ్య ,మహిళా సంఘాలు ఖైదీనిషా, సరోజమ్మ ,ధనమ్మ, జయంతి, హరి తదితరులు పాల్గొన్నారు.

బలిజ సంఘంచే అమ్మవారికి అభిషేకం

విశాలాంధ్ర - పలమనేరు : బలిజ అభ్యుదయ సేవా సంఘంచే గంగమ్మ గుడి నందు అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని ఆసంఘ అధ్యక్షులు పిజేసి బాబు, ప్రధాన కార్యదర్శి ఏ.కె. కిరణ్ కుమార్ నిర్వహించారు. ఆదివారం ఉదయం ఎంబిటిరోడ్డు నందుగల శ్రీకృష్ణదేవరాయల వారి విగ్రహం వద్ద నుంచి మేళ తాళాలతో, పిల్లంగోవులతో, కోలాటాలతో, చెక్కభజనలతో, బళ్లారి డ్రమ్స్ లతో, కళాకారులతో శ్రీ వేణుగోపాలస్వామి వారి ఆలయానికి చేరుకుని అక్కడ పూజా కార్యక్రమాలు నిర్వహించి అక్కడ నుండి పలమనేరు పట్టణ పురవీధులలో అంగరంగ వైభవంగా ర్యాలీ గా బయలుదేరి శ్రీశ్రీశ్రీ తిరుపతి గంగమ్మ దేవాలయమునకు చేరుకొని అమ్మవారి అభిషేక సేవలో పాల్గొన్నారు.బలిజకులస్తులు మరియు బలిజ అభ్యుదయ సేవా సంఘం సభ్యులందరూ సాంప్రధాయ వస్త్రాలతో సపరివారస కుటుంబసమేతంగా పాల్గొని అమ్మవారి సేవలో తరంతించినట్లు తెలిపారు.అభిషేక సేవ అనంతరం భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

సదాశివేశ్వర స్వామి వారి కల్యాణోత్సవం

పాల్గొన్న మంత్రి ఆర్కే రోజా

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : రాష్ట్ర పర్యటక సాంస్కృతిక వ్యవహారాల యువజన సర్వీసుల మరియు క్రీడ శాఖ మంత్రి ఆర్కే రోజా పుత్తూరు పట్టణంలో వెలసిన కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవములు పాల్గొన్నారు. శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవానికి విచ్చేసిన మంత్రి రోజా ఆలయ ధర్మకర్త మండలి వారు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు ఆలయంలో వేదమంత్రాలతో విశేష పూజలు నిర్వహించి పూజారులు ఆశీర్వదించారు .అనంతరం స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. శివుని ఆశీస్సులతో జగనన్న రెండోసారి ముఖ్యమంత్రిగా తాను మూడోసారి శాసన సభ్యురాలుగా హ్యాట్రిక్ కొట్టాలని స్వామి అమ్మవార్లను కోరుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

2005 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్ : ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 18 సంవత్సరాలు గడిచిన ఇప్పటికే మమ్మల్ని గుర్తించి ఆహ్వానించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ప్రతి ఒక్కరు ఎక్కడ ఉన్నా ఏ వృత్తిలో ఉన్న మరెన్నో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు ఉపాధ్యాయులుగా మేమందరం సమానంగానే విద్యార్థులు ను చూస్తామని అందరికి ఒకేలాగనే చదువు చెప్తామని తెలిపారు మమ్మల్ని గుర్తించే విధంగానే ఇంట్లో మీ తల్లిదండ్రులను కూడా మీ ఫ్యామిలీని కూడా చూడాలని గౌరవించాలన తెలిపారు మిమ్మల్ని అందరిని చూడడం మీతో కలవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా పూర్వవిద్యార్థి సాంబ 5 ఫ్యాన్లు చేస్తామని స్వచ్ఛందంగా తెలిపారు పాఠశాలకి ఏ అవసరం వచ్చినా ముందుండి సహకరిస్తామని విద్యార్థులు తెలిపారుఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జై దేవ్, హేమలత, రోజారాణి, సుప్రసన్న హరిత, మహాలక్ష్మి, సుజాత విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అల్లపుగుంటలో అంకమ్మ ఉత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలం అల్లప్పగుంట గ్రామంలో అంకమ్మ ఉత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా తొలి రోజు మహిళలు పెద్ద ఎత్తున పొంగళ్ల సామాగ్రితో అంకమ్మ దేవాలయం వద్దకు చేరుకున్నారు. తదనంతరం దేవాలయ ప్రాంగణం వద్ద పొంగళ్ళు వండి అంకమ్మ అమ్మవారికి నైవేద్యం సమర్పించి పూజలు నిర్వహించారు. అంతకుమునుపు గ్రామసర్పంచ్ మునుస్వామి ఆధ్వర్యంలో గ్రామం నుంచి మంగళ వాయిద్యాల మధ్య మహిళలు ప్రదర్శనగా అంకమ్మ ఆలయం వద్దకు వచ్చారు.ప్రతి ఏడాది అల్లపుగుంట గ్రామంలో సాంప్రదాయ బద్ధంగా,భక్తిశ్రద్ధలతో అంకమ్మ ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలో ఆది సోమ,మంగళవారం మూడు రోజులు పాటు అంకమ్మ ఉత్సవాలు జరగనున్నాయి.

వైభవంగా ద్రౌపతి దేవి కళ్యాణోత్సవం

విశాలాంధ్ర-కార్వేటినగరం : కార్వేటినగరం మండలం కత్తెర పల్లె గ్రామంలో వెలసి ఉన్న శ్రీ ద్రౌపతి సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో మహభారత ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం అభిషేకాలుప్రత్యేక పూజలు నిర్వహించారు.రాత్రి ఆలయం వద్ద ద్రౌపతి అమ్మవారికి వైభవంగా వేద పండితుల మంత్రోచ్ఛరణ నదుమ అంగరంగ వైభవంగా కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. కళ్యాణోత్సవంలో పాల్గొన్న దంపతులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వద్ద ఆర్ముగా ఆచారి, ధనమ్మ వారిచే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా కళ్యాణోత్సవం కార్యక్రమం రిటైర్డ్ టీచర్ నరసింహులు యాదవ్, ఆధ్వర్యంలో స్వామివారికి కళ్యాణోత్సవం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయం ప్రాంగణమంతా విద్యుత్ కాంతులతో నిండిపోయింది. ఈ కార్యక్రమానికి చుట్టుపక్క పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఆలయ ధర్మకర్తలు ధనగిరి రెడ్డి, బాబు రెడ్డి, గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు.

టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గురవారెడ్డికి బీసీ నేతల సత్కారం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఇటీవల రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధిగా నియమితులైన రెడ్డివారి గురవారెడ్డి ని సీతారాంపేట గ్రామానికి చెందిన బీసీ నాయకులు కలిసి ఘనంగా సత్కరించారు. ఆదివారం ఏర్పేడు మండలం, సీతారాంపేట గ్రామానికి చెందిన బీసీ నాయకులు మునీంద్ర యాదవ్, గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు గురు శంకర్ గురవయ్య కృష్ణ ప్రకాష్ వినోద్, వెంకట ముని తదితరులు రెడ్డివారి గురవారెడ్డి ఇటీవల రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధిగా నియమితులైన సందర్భంగా వారి స్వగృహంలో కలిసి స్వీట్లు తినిపించి శాలువాతో సత్కరించి, అభినందనలు తెలియజేశారు. ఇలాగే రెడ్డివారి గురవారెడ్డి మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని వారు ఆకాంక్షించారు.

సత్సంగ నిలయంలో షోడశి వార్షికోత్సవ వేడుకలు

శ్రీ విజయ దుర్గఅమ్మవారికి 200 కేజీలతో చందనాభిషేకం

డాక్టర్ కోట సునీల్ కుమార్ స్వామి

విశాలాంధ్ర - గూడూరు : శ్రీ విజయ దుర్గ అమ్మవారి షోడశి (16వ) శ్రీ చక్ర వార్షికోత్సవ వేడుకలను గూడూరు పట్టణంలోని పటేల్ వీధిలో ఉన్న శ్రీ సాయి సత్సంగ నిలయంలో ఈ నెల 20వ తేదీ నుండి నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కోట ప్రకాశం, డాక్టర్ కోట సునీల్ కుమార్ స్వామి తెలిపారు. ఆదివారం వారు సత్సంగ నిలయంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. శ్రీ విజయ దుర్గా పీఠాధిపతులు, వెదురుపాక గురుదేవుల వారి దివ్య ఆశీస్సులతో 2008వ సంవత్సరం వైశాఖ పౌర్ణమి మహా పర్వదినం నాడు అభిజిత్ లగ్న కాలంలో గూడూరు లోని సత్సంగ నిలయంలో శ్రీ చక్ర ప్రతిష్ట స్వయంగా గురుదేవుల దివ్య హస్తాలతో ప్రతిష్ట చేసి 16 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా ఈ నెల 20వ తేదీ నుండి 22వ తేదీ వరకూ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తొలిరోజు 20వ తేదీన సోమవారం ఉదయం 9 గంటలకు శ్రీ మహా మృత్యుంజయ అమృత పాశుపత మహా రుద్రాభిషేక సహిత హోమం, సాయంత్రం 6 గంటలకు శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి శత్రుసంహార త్రిశతి హోమం విశేష రీతిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. 21న మంగళవారం ఉదయం 9 గంటలకు శ్రీ సుదర్శన లక్ష్మీనరసింహస్వామి వారి మహాయాగం, సాయంత్రం 6 గంటలకు ఔషధ చక్ర నారాయణ మహా ధన్వంతరి యాగం, రాజశ్యామల మాతంగి, వారాహి అమ్మవారు, శ్రీ విజయ దుర్గ అమ్మవారి త్రిశతి హోమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే 22వ తేదీన చివరి రోజు బుధవారం వైశాఖ పౌర్ణమి పురస్కరించుకుని, ఉదయం 7 గంటలకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి జయంతి, సత్సంగం నిలయంలో స్వామి ప్రతిష్ట జరిగి మూడేళ్లు పూర్త వుతున్న సందర్భంగా స్వామివారికి చందనాభిషేకం నిర్వహిస్తామన్నారు. ఉదయం 9 గంటలకు మాతృ మూర్తులచే శక్తిమాల యాగం, 9.30 గంటలకు సౌందర్యలహరి సామూ హిక పారాయణం ఉంటుందన్నారు. ఆ వేళల్లోనే అమ్మవారికి 200 కేజీల చందనంతో అభిషేకం నిర్వహించనున్నట్లు తెలిపారు. సాయంత్రం 5 గంటలకు శ్రీ విజయ దుర్గా అమ్మవారి నక్షత్ర, నవగ్రహ పూర్వక ఆది దేవతా, ప్రత్యధి దేవతా సహిత మహా నవావరణ హోమం, మాతృమూర్తుల మంత్ర పఠనంతో నిర్వ హించనున్నట్లు తెలిపారు. భక్తులందరూ పై విశేష కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మ కృపకు పాత్రులు కావాలని కోరారు. అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లే అని వారు తెలిపారు.

పీడిత వర్గాల ఆశాజ్యోతి పుచ్చలపల్లి సుందరయ్య

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట సిఐటియు కార్యాలయం వద్ద పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి పురస్కరించుకుని ఆదివారం సుందరయ్య చిత్రపటం వద్ద కమ్యూనిస్టు నాయకులు నివాళులర్పించారు. ఈసందర్భంగా సిపిఎం పార్టీ కార్యదర్శి శివకవి ముకుంద మాట్లాడుతూ, తాడిత, పీడిత వర్గాల ఆశాజ్యోతి పుచ్చలపల్లి సుందరయ్య అని అన్నారు.స్వతంత్ర భారత ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని దక్షిణ భారతదేశం నుండి కేరళ అనేక రాష్ట్రాలలో పేద ప్రజల సమస్యలపై అనేక రకాలుగా పోరాటాలు చేశారు అని తెలిపారు. పార్లమెంటుకి సైకిల్లో పోయిన ఏకైక వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్యని అన్నారు. పేదప్రజలు తన బిడ్డల అనుకుని,తమకు బిడ్డలు పుడితే స్వార్థం పెరుగుతుందని పెళ్ళికి ముందు భార్యకు కుటుంబ నియంత్రణ చేయించి పెళ్లి చేసుకున్నారు అని తెలిపారు. కార్మికులు, కర్షకులకు అండగా ఉండి, ఎన్నెన్నో పోరాటాల నిర్వహించిన పుచ్చలపల్లి సుందరయ్య నేటి యువతకు ఆదర్శమని అన్నారు.సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మునిరాజ మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య పేద ప్రజల కోసమే పుట్టాడని చిన్నతనం నుండే కుల మత విధానాలకు వ్యతిరేకంగా పోరాడే వాడిని తెలిపారు. ఈకార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు ఎస్ మహేష్ బాబు,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పద్మమ్మ,గిరిజన సంఘం నాయకులు మణెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్‌కు చెన్నూరు యువత సన్మానం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, ఎన్డీయే ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ ను ఆదివారం చెన్నూరు గ్రామ యువకులు, నాయకులు, కార్యకర్తలు పట్టణంలోని అశోక్ నగర్ మాజీ ఎమ్మెల్యే నివాసంలో ఘనంగా సన్మానించారు. రాబోయే ఎన్నికల ఫలితాలలో అధిక మెజారిటీతో గెలుస్తారని, చెన్నూరులో ఎక్కువ పోలింగ్ నమోదు అయిందని, అందరం కలసి పనిచేశామని సునీల్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. టీడీపీకే అధిక మెజారిటీ వస్తుందని, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు, శాసన సభ్యులుగా సునీలన్న విజయఢంకా మోగిస్తారని ధీమా వ్యక్తం చేశారు. నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మట్టం మురళి, మట్టం శ్రావణి రెడ్డి, కటికాల శ్రీనివాసులు, యువత కృష్ణ మూర్తి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ సీఆర్. రెడ్డి ఆసరా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పేట వెంకట కృష్ణారెడ్డి

విశాలాంధ్ర - గూడూరు : డాక్టర్ సీఆర్. రెడ్డి ఆసరా పథకాన్ని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పేట వెంకట కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం గూడూరు పట్టణంలోని డీఎస్ఆర్ కమ్యూనిటీ హాలులో ఎస్ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ సి. జనార్దన్ రెడ్డి, డాక్టర్ రోహిణమ్మ దంపతుల దాతృత్వంతో డాక్టర్ సిఆర్ రెడ్డి ఆసరా పథకం కింద పట్టణంలో నిరాదరణకు గురైన వృద్ధులకు నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సంఘ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పేట వెంకటకృష్ణ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ సిఆర్. రెడ్డి పేరు మీద ఏర్పాటు చేసిన డాక్టర్ సిఆర్. రెడ్డి ఆసరా పథకాన్ని లబ్ధిదారులందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇటువంటి మంచి కార్యక్రమానికి ప్రాణం పోసి సంఘ అభివృద్ధికి కృషి చేస్తున్నటు డాక్టర్ సి. జనార్దన్ రెడ్డి, రోహిణి దంపతులకు సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ మండల శాఖల నుంచి వచ్చిన లబ్ధిదారులందరికీ కూడా నెలవారికి సరిపడా ఫల సరుకులను అందించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు కే. సనత్ కుమార్ రెడ్డి, ప్రజేంద్ర రెడ్డి, రాఘవరెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, హరినాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గంగ జాతర ఏర్పాట్లపై అధికారులతో కమిషనర్ సమీక్ష

విశాలాంధ్ర–తిరుపతి: తిరుపతి శ్రీ తాతయ్యగుంట గంగమ్మ జాతర ఉత్సవాలపై, అదేవిధంగా మంగళవారం జరగనున్న శ్రీతాతయ్యగుంట గంగమ్మ జాతర ఏర్పాట్లపై తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ ఐఏఎస్ ఆదివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగిన చర్యలు తీసుకుంట్టున్నట్లు తెలిపారు. క్యూలైన్ల నిర్వహణ పక్కాగా వుండాలన్నారు. ఆలయ పరిసర ప్రాంతాలు, చుట్టుపక్కల పారిశుధ్యం మెరుగు కోసం చర్యలు చేపట్టామని, బ్లీచింగ్ చల్లిస్తున్నామని, ఆలయం లోపల అత్యవసర మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగిందని, అంబులెన్స్ కూడా అందుబాటులో వుంచడం జరుగుతున్నదని తెలిపారు. ఆలయ పరిసరాల్లో భక్తులకు త్రాగునీరు ఏర్పాట్లు చేయిస్తున్నామని, లైటింగ్‌కు ఎలాంటి అంతరాయం లేకుండా జాగ్రత్తలు తీసుకుంట్టున్నామని వివరించారు. రహదారులపై భక్తులకు ఇబ్బంది కల్గించే ఆక్రమణలను తొలగించామని, మంగళవారం జరిగే జాతరకు ప్రజలందరూ సహకరించాలని కమిషనర్ అదితి సింగ్ ఐఏఎస్ తెలిపారు. అనంతరం కమిషనర్ అదితి సింగ్ తమ కుటుంబ సభ్యులతో కలిసి గంగమ్మను దర్శించుకున్నారు. ఈ సమావేశంలో గంగమ్మ ఆలయ ఈఓ మమత, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, ఈస్ట్ పోలీస్ స్టేషన్ సి.ఐ మహేశ్వర్ రెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, ఫైర్ ఆఫీసర్ శ్రీనివసరావు, డిఈ సంజయ్ కుమార్, శానిటరి సూపర్ వైజర్లు చెంచెయ్య, సుమతి, ఎలక్ట్రికల్ ఏఈ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ సుధారాణి దంపతులచే
వేషాలమ్మ గుడికి ఆర్ఓ ప్లాంట్ ను విరాళం

విశాలాంధ్ర– తిరుపతి: స్థానిక వేశాల గుడికి ఆర్వో ప్లాంటును భక్తుల తాగునీటి సౌకర్యార్థం సాయి సుధా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ రాళ్లపల్లి సుధారాణి దంపతులుఆదివారం ఆలయ పూజారి శ్రీనివాసులు కు అందజేశారు. అనంతరం దంపతులితులు ఆర్వో ప్లాంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధారాణి మాట్లా డుతూ ప్రతి సంవత్సరం గంగ జాతర సందర్భంగా అమ్మవారికి ఎంతో కొంత సంపాదనలో కొంత ఆలయానికి విరాళంగా అందజేయడం జరుగుతున్నదని గుర్తు చేశారు. రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల తాకిడికి తాగునీటి సౌకర్యార్థం ఆర్వో ప్లాంట్ ఇస్తే భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆలయ అధికారులు తెలియజేయడంతో తాను ముందుకు వచ్చి ఏర్పాటు చేయడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని తెలియజేశారు. అనంతరం ఆలయ అధికారులు అమ్మవారిదర్శన ఏర్పాట్లు చేసి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బద్దెల సుకుమార్, కుమారుడు అభి, ఆలయ పూజారి శ్రీనివాసులు, పాల్గొన్నారు.

వర్షానికి కుప్పకూలీన పెంకుటిల్లు
ఇబ్బందుల్లో వృద్ధులు

విశాలాంధ్ర – బైరెడ్డిపల్లి : అకాల వర్షానికి కుప్పకూలీన పెంకుటిళ్లు బైరెడ్డిపల్లి మండలంలోని కుప్పనపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గత రెండు రోజులుగా కురిసిన ఈదురుగాలులకు కూలీ పోవడం జరిగింది. చీకటి పడితే నివాసానికి ఆటంకం, నిద్రించడానికి,భోజన సౌకర్యం అన్ని ఆటంకం ఏర్పడి 24 గంటలు గడిచిన ఏ ఒక్క అధికారి స్పందించిన పాపాన పోలేదని వృద్ధ దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్. గొవిందప్ప,ఎన్. సుబ్రమణ్యం, ఎన్. కదిరమ్మ, ఎన్. కుమారీ వీరు నివాసం ఉంటున్న ఇంట్లో మట్టి దిబ్బలే ..ఇప్పటికైనా సంబంధిత శాఖలు కదిలి నెలకొన్న సమస్యను అధికమించాలని కుప్పనపల్లి గ్రామస్థులు కోరారు.

అపోలో ఆస్పత్రిలో
పటిష్టంగా న్యూరో సర్జరీ విభాగం
- అందుబాటులో ఆధునిక సాంకేతికత
-న్యూరో సర్జన్ డాక్టర్ బాల మురుగన్ వెల్లడి

విశాలాంధ్ర– తిరుపతి : రంగంలో న్యూరో సర్డరీ విభాగం అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానంతో అనూహ్యమైన అభివృద్ధిసాధించిందని అపోలో అస్పత్రి (వెన కి చెందిన ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ బాల మురుగన్ తెలిపారు. ఈనేపధ్యంలో అపోలో అస్పత్రి అన్ని ఆధునిక వైద్య పరికరాల్నుయంత్రాలు సమకూర్చుకుని అన్ని రకాల న్యూరో సర్జరీలను అలవోకగా నిర్వహించగలుగుతోందని ఆయన పేర్కొన్నారు. ఆదివారం తిరుపతి లోని అపోలో క్లినిక్‌లోఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అపోలో అస్పత్రిలో న్యూరో సర్దరీలకు సంబంధించిఅత్యంత ఆధునిక వైద్య పరికరాలువాటిని నిర్వహించేందుకు సుశిక్షితులైన టెక్నికల్ సిబ్బంది, అభివృద్ధి చెందిన చికిత్స(ప్రక్రియలు అందుబాటులో ఉన్నాయన్నారు. మెదడు నరాలకు శస్త్ర చికిత్స చేస్తున్నపుడు రోగి జరుగుతున్న చికిత్స(ప్రక్రియను చూడగలిగే అవేక్ క్రానియోటమీ,మినిమల్లీ ఇన్‌వ్యాసివ్ అండ్ ఎండోస్కొపీ సర్జరీ,ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్,డీప్ (బెయిన్ స్టిములేషన్,న్యూరో నావిగేషన్ అండ్ స్టీరియోటక్సీ వీటితో అన్ని రకాల ఆధునిక చికిత్స (ప్రక్రియలు అపోలో ఆస్పత్రులలో అందుబాటులో ఉన్నట్లు డాక్టర్ బాల మురుగన్ చెప్పారు. ట్యూమర్ ఫ్లోరో సెన్స్, ఫంక్షనల్ ఎంఆర్ఐ,ఇంట్రా ఆపరేటివ్ ఎంఆర్ఐ, 3డి ఎండోస్కోప్, ఎక్సోకోప్, ఎండో వ్యాస్కులర్ ఎంబొలైజేషన్ టెక్నాలజీ,గాయం లేని స్టీరియోటాస్టిక్ అబులేటివ్ రేడియో థెరపీ,జీన్ థెరపీ,స్టెమ్ సెల్ రీసెర్చ్ వంటి అధునిక సేవలుఅపోలో లో అందుబాటులో ఉన్నట్లు ఆయన వివరించారు.క్యాన్సర్ రోగులక్నుమెదడు నరాలలోబ్లాకేజిలు, ట్యూమర్లకు, వెన్నెముక లో కణితులకు అపోలో అసటత్రిలో ఆధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని సర్జరీలు చేయించుకున్నవారి ఆ తర్వాత ఎక్కువ రోజులు అస్మత్రిలో ఉండాల్సిన అవసరం ఉండదన్నారు. క్యాన్సర్, న్యూరో సంబంధ వ్యాధులతో బాధ పడుతున్న వారు అపోలో సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

నానిపై జరిగింది హత్యానేరమే
టిడిపి చంద్రగిరి నియోజకవర్గ నేతలు

విశాలాంధ్ర– తిరుపతి : చంద్రగిరి నియోజకవర్గం ఎన్నికలకు సంబంధించి మనస్పర్థలు చోటు చేసుకోవడంతో అది కాస్త ఇరు ప్రధాన రాజకీయ పార్టీల మధ్య చిలికి చిలికి గాలివానగా మారి చివరికి తమ టీడిపి చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని పైన వైసిపి వర్గీయులు చేసిన దాడిని హత్యానేరంగానే పరిగణలోకి తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ రామచంద్రపురం మండలం మాజీ అధ్యక్షుడు నరసింహారెడ్డి మీడియా ముందు తెలియజేశారు. ఆదివారం తిరుపతి ప్రెస్క్లబ్లో ఆ మండలం నాయకులు తిరుమలరెడ్డి , ముని రామిరెడ్డి , ధనంజయ రెడ్డి , రాజారెడ్డి , గోపీనాథ్ రెడ్డి , రవి ప్రసాద్ తదితరులతో కలిసి నరసింహారెడ్డి మాట్లాడుతూ .. దశాబ్ద కాలంగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలవడానికి మండలంలోని గ్రామస్తులంతా పూర్తి సహాయ సహకారాలు అందించామన్నారు. అలాంటిది చెవిరెడ్డి లో మార్పు రావడంతో తాము కూడా పార్టీని మారడం జరిగిందన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో తమ మండలాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగిందన్నారు. నిన్న శనివారం వైసీపీ మహిళా నాయకురాళ్ళు పెట్టిన మీడియా సమావేశంలో వారు చేసిన ఆరోపణలలో నిజాలు లేవన్నారు. నిజానికి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్ ల వద్దకు విచ్చేసిన.. పులివర్తి నానిని అంతం చేయడానికి వైసిపి మూకలు వచ్చారన్నారు.

అన్నదాన ట్రస్ట్ కు ఐదు లక్షల విరాళం

విశాలాంధ్ర –చిత్తూరు : కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి నిత్య అన్నదాన ట్రస్టుకు ఆదివారం దాత ఐదు లక్షల విరాళాన్ని అందజేశారు. తిరుపతి జిల్లా పిచ్చా టూరుకు చెందిన మునిశేఖర్ నాయుడు తన కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి నిత్య అన్నదాన ట్రస్ట్ కు 5 లక్షలు విరాళాన్ని డిడి రూపంలో అందజేశారు. వీరికి ఆలయ అధికారులు స్వామివారి దర్శన సదుపాయం కల్పించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

పులివర్తి నానిని పరామర్శించిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర –తిరుపతి రూరల్ : తిరుపతి మహిళా యూనివర్సిటీలోని స్ట్రాంగ్ రూమ్ పరిశీలన కోసం వెళ్లిన చంద్రగిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని 5 రోజుల క్రితం వైసీపీ మూకలు దాడి చేసిన విషయం తెలిసిందే.. ఈ ఘటనలో గాయపడిన పులివర్తి నాని విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ క్రమంలో ఆదివారం టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ చిట్టిబాబు, శ్రీకాళహస్తి చెందిన టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ పులివర్తి నానిని కలిసి పరామర్శించారు. ఆయన యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఓటమి భయంతోనే అధికార పార్టీ నేతలు బరి తెగిస్తున్నారని మండిపడ్డారు. భారీ మెజార్టీతో పులివర్తి నాని గెలుస్తారన్న నమ్మకం వ్యక్తం చేశారు. పులివర్తి నాని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఆలయ ధర్మకర్తలు ధనగిరి రెడ్డి, బాబు రెడ్డి, గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు.

వైభవంగా చెన్నకేశవ స్వామి ధ్వజారోహణం

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయానికి అనుబంధంగా ఊరందూరులో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవస్వామి వార్షికోత్సవాలలో భాగంగా ఆదివారం ధ్వజారోహణం వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు అంకురార్పణతో బ్రహ్మోత్స వాలను ప్రారంభించారు. అనంతరం ధ్వజస్తంభానికి వేదమంత్రాలతో అన్ని రకాల ద్రవ్యాలతో పాలు పెరుగు, గంధం, పసుపు కుంకుమలతో అభిషేకాలు నిర్వహించి ధ్వజారోహణం నిర్వహించారు. ఈ సందర్భగాం సకల దేవతా గణాలకు ఆహ్వానం పలికారు. ధ్వజారోహణం కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హజరై స్వామి అమ్మవార్లనే దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ వార్షికోత్సవాలు ఈ నెల 28వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, కార్యనిర్వహణాధికారి ఎస్వీ నాగేశ్వరరావు, ఏఈవో సతీష్ మాలిక్, అనుబంధ ఆలయాల ఇంచార్జి లక్ష్మయ్య, దుర్గాప్రసాద్, వేద పండితులు అర్ధగిరి, చైర్మన్ సీసీ సుదర్శన్ రెడ్డి, పసుపులేటి కామేశ్వరరావు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి నూతన ఎస్పీగా
బాధ్యతలు స్వీకరించిన హర్షవర్ధన్ రాజు

విశాలాంధ్ర –తిరుపతి రూరల్ : తిరుపతి జిల్లా నూతన ఎస్పీగా హర్షవర్ధన్ రాజు ఆదివారం సాయంత్రం ఎస్పీ కార్యాలయంలో బాధ్యతలు తీసుకున్నారు.ఎస్పీ కార్యాలయానికి వచ్చిన ఆయనకు ఏఎస్పీ,డీఎస్పీలు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు.ఎన్నికల కమిషన్ ఎస్పీ కృష్ణ కాంత్ పాటిల్ ను బదిలీ చేయడంతో ఆయన స్థానంలో నూతన ఎస్పీ హర్షవర్ధన్ ను తిరుపతి జిల్లాకు కేటాయించారు.నెల్లూరు జిల్లా కావలికి చెందిన ఆయన అనంతపురం జేఎన్టీయూలో బీటెక్ పూర్తి చేశారు.2013లో రాష్ట్ర పోలీసు సర్వీసుకు ఎంపికయ్యారు.మొదట ఇంటెలిజెన్స్ విభాగంలో,తర్వాత విజయవాడ డీసీపీగా బాధ్యతలు నిర్వహించారు.మొదట ఎస్పీగా 2022 ఏప్రిల్ 3న అన్నమయ్య జిల్లాలో బాధ్యతలు చేపట్టారు. 2023 ఏప్రిల్ 12న విజయవాడ సీఐడీ ఎస్పీగా బదిలీపై వెళ్లి అక్కడే పనిచేస్తున్నారు.కేంద్ర ప్రభుత్వం ఆయన పనితీరును గుర్తించి బీహార్ ఎన్నికల అబ్జర్వర్ గానూ కొనసాగిస్తోంది.